# ప్రజాపక్షం

## జిల్లా అనుబంధం

హన్మకొండ, వరంగల్, జనగాం, మహబూబాబాద్, భూపాలపల్లి, ములుగు
మెదక్, సంగారెడ్డి, సిద్దిపేట

ఆదివారం 04 | జనవరి, 2026 | పేజీలు :08


## ప్రజాసమస్యలపై ఉద్యమిస్తున్న ఏకైక పార్టీ సిపిఐ




వివరాలు మెయిన్‌లో...

# భూభారతి దరఖాస్తులు వేగవంతంగా పూర్తి

### తహసిల్దార్లను ఆదేశించిన జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ



**ప్రజాపక్షం/భూపాలపల్లి :**జిల్లాలో ప్రజల నుంచి వచ్చిన భూభారతి దరఖాస్తులను అన్ని స్థాయిలలో వేగవంతంగా త్వరితగతిన పూర్తిచేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. శనివారం ఐడీఓసీ కార్యాలయంలో భూ భారతి, 22ఏ, సాదా బైనామా, అసైన్డ్ భూముల దరఖాస్తులపై అన్ని మండలాల తహసీల్దార్లతో జిల్లా కలెక్టర్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మండలాల వారీగా పెండింగ్‌లో ఉన్న దరఖాస్తుల స్థితిగతులను సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ భూ సంబంధిత దరఖాస్తులను నిబంధనల ప్రకారం వేగవంతంగా పరిష్కరించాలని తహశీల్దార్లను ఆదేశించారు. దరఖాస్తుదారులు కార్యాలయాల చుట్టూ తిరగకుండా సమయపాలనతో స్పష్టమైన నిర్ణయాలు తీసుకోవాలని తెలిపారు. పెండింగ్‌కు కారణాలను గుర్తించి వెంటనే చర్యలు చేపట్టాలని సూచించారు. అలాగే, క్షేత్రస్థాయిలో పరిశీలన అవసరమైన చోట ఆలస్యం లేకుండా నివేదికలు సమర్పించాలని, అర్హులైన వారికి న్యాయం జరిగేలా పారదర్శకంగా వ్యవహరించాలని జిల్లా కలెక్టర్ తెలిపారు. ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టే విధంగా అధికారులు బాధ్యతాయుతంగా పనిచేయాలని ఆయన సూచించారు. పోర్టల్ లో అప్. లోడ్ చేస్తున్నారు కానీ ఫిజికల్ గా ఫైల్స్ పంపడం లేదని అందువల్ల ఆర్డిఓ, అదనపు కలెక్టర్, కలెక్టర్ స్థాయిలో ఫైల్స్ పెండింగ్ ఉంటున్నాయని తెలిపారు. ఈ సమావేశంలో రెవెన్యూ అదనపు కలెక్టర్ అశోక్ కుమార్, కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, ఆర్డీఓ హరి కృష్ణ, శిక్షణా డిప్యూటీ కలెక్టర్ నవీన్ రెడ్డి, అన్ని మండలాల తహసీల్దార్లు పాల్గొన్నారు.

## ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాల నిర్మాణంపై ఎమ్మెల్యే కడియం సమీక్ష



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలల ఏర్పాటులో భాగంగా స్టేషన్ ఘన్‌పూర్ నియోజకవర్గానికి రూ. 200 కోట్లతో మంజూరైన పాఠశాల శంకుస్థాపన, నిర్మాణానికి సంబంధించిన అంశాలపై హైదరాబాద్‌లోని తెలంగాణ రాష్ట్ర విద్యా సంక్షేమ మౌళిక సదుపాయాల అభివృద్ధి సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ కార్యాలయంలో సంస్థ ఎండీ గణపతిరెడ్డి, ఇంజినీరింగ్ అధకిఆరులు, కన్సల్టెన్సీ ప్రతినిధులతో మాజీ ఉపముఖ్యమంత్రి, స్టేషన్ ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి చర్చి ంచారు.

వివరాలు మెయిన్‌లో...

# సిద్దిపేట కలెక్టరేట్‌లో సావిత్రి పూలే జయంతి వేడుకలు

### * నివాళులు అర్పించిన జిల్లా కలెక్టర్ హైమావతి
### * ఉత్తమ మహిళా ఉపాధ్యాయులను సన్మానించిన కలెక్టర్






**ప్రజాపక్షం/ సిద్దిపేట :** సావిత్రి బాయి పూలే 195 జయంతి, మహిళ ఉపాధ్యాయ దినోత్సవం పురస్కరించుకొని శనివారం సమీకృత జిల్లా కార్యాలయ సముదాయం సమావేశ మందిరంలో జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. జిల్లా కలెక్టర్ హైమావతి ముఖ్య అతిథిగా హాజరై సావిత్రి బాయి పూలే విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు.జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమం ప్రారంభించి ఉత్తమ మహిళ ఉపాధ్యాయులను సన్మానించారు. ఈసందర్భంగా కలెక్టర్ హైమావతి మాట్లాడుతూ పూర్వకాలంలో గురువులు ఏమి ఆశించకుండ విద్యను భోధించేవారన్నారు.ఇక్కడకు వచ్చి మహిళలు అందరు అమ్మలు, మీ పిల్లలు చదువుతుంటే ఏంతో గొప్పవారు కావాలని ఆశీర్వదిస్తారో మీ పాఠశాల కూడ మీ దగ్గర విద్యను అభ్యసించే ప్రతి ఒక్క విద్యార్థి గొప్పవారు అయ్యేల విద్యను భోధించాలన్నారు. ప్రతి విద్యార్థి ఎంచుకున్న రంగంలో ఉన్నత స్థాయికి చేరుకునేలా కృషిచేయాలన్నారు. మీరు బోధించే ప్రతి వ్యాఖ్యం, విద్యార్థి, ఆలోపింపచేసేలా ఉండాలన్నారు. మీ దగ్గర చదివిన పిల్లలు గొప్పవాళ్లు అయితే ఆ సంతోషం ఏంతో సంతృప్తినిస్తుందన్నారు. సావిత్రి బాయి పూలే మహిళలను ఉన్నత విద్యావంతులు కావాలని ఆనాటి మహిళలకు గల కట్టుబాట్లను చేధించి మహిళలు చదువుకుంటునే వృద్ధిలోకి వస్తారని అనేక ఉద్యమాలు చేసి మహిళా విద్యకు ఏంతగానో కృషిచేసారన్నారు. పిల్లలను పట్ల శ్రద్ధగా చదివించి మానసిక స్థైర్యాన్ని కలిగించి ఒక ధైర్యాన్ని నింపాలన్నారు. విద్యార్థులకు రోజు 15 నిమిషాలు శ్వాస మీద ధ్యాస సంబంధించిన వ్యాయమాలు చేయించాలని, వారి నిత్యజీవితంలో ఏంతగానో ఉపయోగపడుతుందని తెలిపారు. ఆనంతరం ఉత్తమ సేవలు అందించిన మహిళా ఎంఈఓలు, ఉపాధ్యాయులను సన్మానించారు.ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి శ్రీనివాస్‌రెడ్డి. ఎంఈఓలు, మహిళా ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

**డిస్నీల్యాండ్ లో ఘనంగా సావిత్రిబాయి పూలే జయంతి**

దామెర మండలం ఒగ్లాపూర్ లోని డిస్నీల్యాండ్ ఉన్నత పాఠశాలలో శనివారం భారత మొదట మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే 195వ జయంతిని ఎంతో ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా పాఠశాల వ్యవస్థాపకులు డి.సదయ్య, బి.లక్ష్మి నివాసం, డైరెక్టర్లు బాలుగు శోభారాణి, డి. మీనా సావిత్రిబాయి చిత్రపటానికి పూలమాలవేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో కరస్పాండెంట్ శోభారాణి, మీనాదినేష్ లు, మహిళా ఉపాధ్యాయులు మాట్లాడుతూ పూర్వకాలంలో స్త్రీలు గడప దాటి బయటికి రాక వంటింటికి పరిమితమయ్యే వారని,కానీ నేడు అన్ని రంగాలలో ముందుకు వస్తున్నారని,పురుషులు, స్త్రీలు అనే తేడా లేకుండా మహిళలు చంద్రమండలానికి కూడా ప్రయాణిస్తూ రాణిస్తున్నారని అన్నారు. దీనికి కారణం విద్య ఒక్కటే అని ప్రతి ఒక్క అమ్మాయి చదువు పట్ల ప్రత్యేక శ్రద్ధతో సమాజంలో ముందుండాలని అన్నారు. సావిత్రిబాయి వేషధారణలో బుద్దె శ్రీహర్ష 9వ తరగతి విద్యార్థిని ఏకపాత్రాభినయం తోటి విద్యార్థులను ఎంతగానో ఆకట్టుకుంది. పాఠశాల వ్యవస్థాపకులు సదయ్య, లక్ష్మి నివాసం విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ అమ్మాయిలు చక్కటి క్రమశిక్షణతో వారికున్న స్వేచ్ఛను హద్దు మీరకుండా కష్టపడి చదివి సమాజంలో మంచి పేరు తెచ్చుకోవాలని, మనదేశంలో గొప్ప మహిళా మూర్తుల జీవిత చరిత్రలు చదివి ఆ విధంగా మీరు కూడా జీవితంలో ఎదిగి దేశానికి సేవ చేయాలని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొని విజయవంతం చేశారు.

**సావిత్రీబాయి పూలే సేవలు చిరస్మరణీయం**
**సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్**

బాలికల కోసం తొలి పాఠశాలను స్థాపించి మహిళా విద్యకు దిశా నిర్దేశం చేసిన సావిత్రీ బాయి పూలే సేవలు చిరస్మరణీయమని కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్ అన్నారు.సావిత్రీబాయి పూలే 195వ జయంతిని మహిళా ఉపాధ్యాయ దినోత్సవంగా నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించిన నేపథ్యంలో విద్యాశాఖ ఆధ్వర్యంలో శనివారం నిర్వహించిన సవిత్రీ బాయి పూలే జయంతిని పురస్కరించుకుని జిల్లా ఐడిఓసి కార్యాలయంలో సావిత్రీ బాయి పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా యన మాట్లాడుతూ మహిళలు ఆత్మ విశ్వాసంతో ధైర్యంతో సానుకూల దృక్పథంతో ముందుకు సాగాలని అన్నారు.అత్యుత్తమ ప్రమాణాలతో విద్యాబోధన చేసి దేశానికి ఉత్తమ పౌరులను అందించాల్సిన బాధ్యత ఉపాధ్యాయులదే అన్నారు.సావిత్రీ బాయి పూలే జీవితాన్ని ఆదర్శంగా తీసుకుని బాలబాలికల్లో ప్రేరణ కలిగించేలా విద్యాబోధన చేయాలని అన్నారు.సమాజంలో విద్యార్థులను భాగస్వాములుగా తీర్చిదిద్దాలని అన్నారు.అనంతరం జిల్లాలోని 18 మంది ఉపాధ్యాయులను,ఇటీవల గ్రూప్ 1 అధికారిణిగా ఎంపికైన ఎస్సీ వెల్ఫేర్ శాఖ అధికారిణి సుకీర్తిని విద్యాశాఖ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో డీఈఓ రాజేందర్,సవక్షేమ అధికారి మల్లేశ్వరి,సిఎమ్ఓ సామల రమేష్,ఏఎంఓ పింగిలి విజయపాల్ రెడ్డి,ఏఎస్ఓ రామకృష్ణ,ఉపాధ్యాయ సంఘాల ప్రతినిధులు,ప్రధానోపాధ్యాయులు,అవార్డు గ్రహీతలు పాల్గొన్నారు.



## పని విషయంలో రాజీపడను: ఎన్‌సిడిసిఎల్ డిఇ

**ప్రజాపక్షం/జఫర్‌గడ్:** పని విషయంలో రాజీపడనని, కష్టపడి పనిచేస్తే కన్నబిడ్డల్లా చూసుకుంటానని ఎన్‌సిడిసిఎల్ డిఇ సారయ్య అన్నారు. శనివారం డివిజ్ కార్యాలయంలో నూతన సంవత్సర సందర్భంగా సారయ్యని ఐఎన్‌టియుసి 327 యూనియన్ రాష్ట్ర సీనియర్ వర్కింగ్ ప్రెసిడెంట్ నీలం ఐలేష్ ఆధ్వర్యంలో మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు యాదగిరి, కార్యదర్శి రాజ్ కుమార్, వర్కింగ్ ప్రెసిడెంట్ , కోశాధికారి , సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

## మార్కెట్ పనులను అదనపు కలెక్టర్ పరిశీలన

**ప్రజాపక్షం/జనగామటౌన్:** జనగామ మున్సిపాలిటీ పరిధిలో నిర్మాణం పూర్తయ్యే దశలో ఉన్న మోడల్ వెజ్, నాన్‌వెజ్ మార్కెట్ తుది పనులను స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ పింకేష్ కుమార్ శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగా మార్కెట్ భవన నిర్మాణ నాణ్యత, వసతులు, షాపుల ఏర్పాటు, ఇతర ఏర్పాట్లు, ప్రజలకు సౌకర్యవంతంగా వినియోగించేలా చేపట్టిన ఏర్పాట్లను సమగ్రంగా సమీక్షించారు. శుభ్రత, పారిశుధ్యం, నాణ్యతపై ఎలాంటి రాజీలేకుండా తుది పనులను పూర్తి చేయాలని ఆయన ఆదేశించారు.ఈ పరిశీలనలో మున్సిపల్ కమిషనర్, మున్సిపల్ శాఖ డిఇ, ఎఇ, కాంట్రాక్టర్ పాల్గొన్నారు.

## ఉచిత వైద్య శిబిరం

**ప్రజాపక్షం/జనగామ టౌన్:** జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాలలో భాగంగా శనివారం జిల్లా రవాణా శాఖ వారి ఆధ్వర్యంలో రవాణా శాఖ కార్యాలయంలో లారీ, క్యాబ్, ఆటో డ్రైవర్లకు ఉచిత వైద్య శిబిర కార్యక్రమం నిర్వహించడం జరిగింది. డ్రైవర్లకు హెల్త్ చెకప్, రక్త పరీక్షలు, కంటి పరీక్షలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో రవాణా అధికారి, డీఎంహెచ్‌వో మల్లిఖార్జున్ , జిల్లా ఆర్టీఏ మెంబర్ అభిగౌడ్, ఏఐంవీఐలు మహేష్‌గౌడ్, శ్వేత, వైద్య సిబ్బంది, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## అర్హులు దరఖాస్తు చేసుకోవాలి

**ప్రజాపక్షం/జనగామ టౌన్:** రాష్ట్రంలో మైనార్టీస్ టీజీఎంఎఫ్‌సీ ఆర్థిక సహాయం కింద ఫఖీర్, దూదేకుల, ఇతర దుర్బల ముస్లీం వర్గాలకు చెందిన నిరుద్యోగ యువతకు ఇందిరమ్మ మైనార్టీ మహిళ యోజన (మహిళలకు మాత్రమే), రేవంత్ అన్నాకా సహారా మిస్కీను కే లియే పథకం ద్వారా మోపెడ్లు, బైక్‌లు, ఈ బైక్లు పంపిణి ద్వారా ఆర్థిక పురోగతి పెంపొందించాలనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకమైన రెండు పథకాలను ప్రారంభించినట్లు జిల్లా మైనార్టీ సంక్షేమాధికారి డా. బి విక్రం కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ పథకాలలో అర్హులకు రూ.50వేల ఆర్థిక సహాయం, లక్ష విలువైన ఈ బైక్, మోపెడ్ బైక్ ఉచితంగా ఇవ్వడం జరుగుతుందన్నారు. ఆసక్తి గలవారు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలన్నారు. రిజిస్ట్రేషన్లను ఈ నెల 10వ తేదీలోగా పూర్తి చేయాలన్నారు.

# కవులు ప్రతిపక్షంగానే ఉండాలి

**ప్రజాపక్షం/హనుమకొండ టౌన్ :** :ఉమ్మడి వరంగల్ జిల్లా అభ్యుదయ రచయితల సంఘం ఆధ్వర్యంలో భారత తొలి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రి భాయి పూలే 195 వ జయంతి సభ కేయూలో జరిగింది.అరసం ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షులు బూర బిక్షపతి అధ్యక్షతన కాకతీయ విశ్వ విద్యాలయ తెలుగు విభాగం సెమినార్ హాలులో ఈ సభ నిర్వహించగా సభలో పాల్గొన్న కాకతీయ విశ్వ విద్యాలయ సెనేట్ మెంబర్ డాక్టర్ చిర్ర రాజు గౌరవ అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దాదాపు 180 సంవత్సరాల క్రితం మహిళలకు, అణగారిన వర్గాల వారికి చదువు ఏమాత్రం తెలువని రోజుల్లో తన భర్త సహకారంతో ఎన్నో అవమానాలను భరిస్తూ మహిళలకు జ్యోతి బాయి పూలే విద్య నేర్పిందన్నారు. విశిష్ట అతిథిగా పాల్గొన్న తెలుగు విభాగం అధిపతి డాక్టర్‌మామిడి లింగయ్య మాట్లాడుతూ సావిత్రి భాయి పూలే విద్యతో పాటు సామాజిక సేవ చేయుటలో అగ్రభాగాన నిలుస్తూ ఆ కాలంలో ప్లేగు వ్యాధిగ్రస్థులకు తన వంతు సేవ చేసినదని అన్నారు.ఈ సందర్భంగా జీ. కాళిదాసు రాసినశుభకృత్, బి. జ్యోతి రచించినప్రవళికపుస్తకాలను చందనాల సుమిత్ర, డాక్టర్ కర్రె సదాశివ లు సమగ్రంగా సభకు పరిచయం చేశారు.సభలో అరసం రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ పల్లేరు వీరస్వామి, ఉపాధ్యక్షులు నిధి, ఎస్. రామబ్రహ్మం, డాక్టర్ కాయిత వెంకటి, గూళ్ళ వెంకటయ్య, డా. కాసర్ల రంగా రావు, దొమ్మాటి ప్రవీణ్, రాజమౌళి, కేయూ తెలుగు విభాగం విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.కార్యక్రమం నిర్వాహకుడిగా అరసం ఉమ్మడి వరంగల్ జిల్లా కార్యదర్శి డాక్టర్ మార్క శంకర నారాయణ వ్యవహరించారు.గజ్జెల స్వరూపరాణి వందన సమర్పణతో కార్యక్రమం విజయవంతంగా ముగిసింది.

## ఘనంగా జాతీయ మహిళా ఉపాధ్యాయ దినోత్సవం



**ప్రజాపక్షం/మహాదేవపూర్;** మండలకేంద్రంలోని ఎంపిపిఎస్ పాఠశాలలో సావిత్రీ బాయి పూలే జయంతిని పురస్కరించుకుని శనివారం జాతీయ మహిళా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా సావిత్రీబాయి పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.అనంతరం పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రత్న తిరుపతి రెడ్డి మాట్లాడుతూ భారత జాతీ ఉన్నంత వరకు సావితీ బాయి పూలే ప్రతి మహిళ హృదయంలో నిలిచి ఉంటారని అన్నారు.సావిత్రీ బాయి పూలే చేసిన సేవలు మరువలేనివని అన్నారు.అనంతరం పిఆర్టియూ తెలంగాణ జిల్లా ప్రధాన కార్యదర్శి పసుల శంకర్ మాట్లాడుతూ తన జాతి వారు ఎన్ని కష్టాలకు గురి చేసిన తాను నమ్మినసిద్ధాంతానికి కట్టుబడి భారత దేశంలో మహిళల విద్యకు కృషి చేసారని మహిళలను విద్యావంతులుగా తీర్చిదిద్దాలనే సంకల్పంతో పాఠశాల నెలకోల్పి మహిళలకు విద్యాబోధన చేసి విద్యావంతులుగా తీర్చిద్దిందని అన్నారు నేడు మహిళలు విద్యావంతులుగా ఉన్నారంటే సావిత్రీ బాయి పూలే కృషి ఫలితమే అన్నారు.ఈ సందర్భంగా ఉపాధ్యాయురాలు సునీతను శాలువాతో సత్కరించి సన్మానించారు. ఉపాధ్యాయులు రామచంద్రమూర్తి,మద్క మధు, మల్లేశం,ల్కటి శరత్,పాఠశాల సిబ్బంది చిర్ర మల్లేష్,వెంకటమ్మవిద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## ఉత్తమ సేవలతో నిండిన ఎఎస్ఐ ప్రకాష్ రెడ్డి సర్వీస్



**ప్రజాపక్షం/వరంగల్ క్రైమ్ :** వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిదిలోని సుబేదారి పోలీస్ స్టేషన్ లో పనిచేస్తున్న ఏఎస్ఐ పి. ప్రకాష్ రెడ్డి సర్వీసు ఉత్తమ సేవలు, ఉన్నత విలువలతో కొనసాగింది. అప్పాయింట్మెంట్ 1984 మొదలు వివిధ జిల్లాలలో మంథని, చిగురుమామిడి, ధర్మపురి, వంగర, రామగుండం, ఎల్లారెడ్డిపేట, కమలాపూర్, వేములవాడ, బీమదేవరపల్లి, ఉమెన్స్ పోలీస్ స్టేషన్ 2, హసనపర్తి, సుబేధారి పోలీస్ స్టేషన్ లలో సేవలు అందించి ఉన్నతాధికారుల,ప్రజల మన్ననలు పొందారు.తాను విధులను నిర్వహించిన కాలంలో 37 క్యాష్ రివార్డులు,25 జీఎష్ఈలు, 3 అభినందనలు, 2 సేవా పథకాలు ఆందుకున్నారు. తాను సగ బాగంగా భావించే తన సతి మరణించినా డ్యూటీ యే దైవంగా భావించి బాధ్యతగా డ్యూటీ నిర్వర్తించారు. తాను విధులను నిర్వహించన కాలమంతా నాన్ కరెప్టెడ్ పోలీస్ గా అధికారుల మన్ననలు పొందారు. అలాగే విఐపి మానవ హక్కుల సంఘం జాతీయ చైర్ పర్సన్ మున్నా ఏఎస్ఐ ప్రకాష్ రెడ్డి ని ఘనంగా సత్కరించారు. సుబేదారి పోలీస్ స్టేషన్ కు వచ్చే కేసులను కోర్టు వరకూ వెళ్లకుండా పోలీస్ స్టేషన్ లోనే పరిష్కారం చేసి, వచ్చిన వారికి జీవితం, కుటుంబం గురించి వివరిస్తూ చిన్న చిన్న వాటికి గొడవ పడి బంధాలను తెంచుకోవద్దని ఎన్నో కుటుంబాల సమస్యలను పరిష్కరించినందుకు గాను మానవ హక్కుల జాతీయ చైర్ పర్సన్ మున్నా సత్కరించారు. కాగా పదవీవిరమణ సందర్భంగా పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ తో పాటు పలువురు అధికారులు సత్కరించారు.

## సిపిఐ శతాబ్ది ఉత్సవాల సందర్భంగా జీపు జాత



**ప్రజాపక్షం/దేవరుప్పుల:** సిపిఐశతాబ్ది ఉత్సవాలను విజయవంతం చేయాలని జిల్లా సిపిఐ కార్యదర్శి సిహెచ్ రాజారెడ్డి పిలుపునిచ్చారు. శనివారం మండలంలోని కడవెండి గ్రామంలో సిపిఐపార్టీ ప్రచార జాత 100 సంవత్సరాల వార్షిక ఉత్సవాల సందర్భంగా జీపు జాత నిర్వహించడం జరిగింది. ఈ నెల 18న ఖమ్మంలో భారీ బహిరంగ సభ ఉన్నందున భారీగా ప్రజలు రావాలని వారు విజ్ఞప్తి చేస్తూ జాతకు బయల్దేరడం జరిగింది. ఈ కార్యక్రమంలో నాయకులు ఆది సాయన్న, శ్రీనివాస్, సుగుణమ్మ, సోమయ్య, తిరుపతిరెడ్డి, ఎల్లయ్య, సోమనారాయణ, యాదగిరి, యాదమ్మ, తదితరులు పాల్గొన్నారు.

## డాక్టర్ రంగారావు గురుకుల పాఠశాలకు ఫర్నీచర్ అందజేత

**ప్రజాపక్షం/భీమదేవరపల్లి:** భారతరత్న మాజీ ప్రధాని దివంగత మాజీ ప్రధాని పి.వి.స్వస్థలం వంగర గ్రామంలోని డా.పి.వి.రంగారావు బాలికల గురుకు పాఠశాల కళాశాల సైన్స్ లాబ్స్ కు పి.వి.గ్లోబల్ పౌండేషన్ చేర్మన్ పి.వి.ప్రభాకర్ రావు 70 వేల విలువైన ఫర్నీచర్ అందచేశారు.ఎమ్మెల్సీ సురభి వాణి దేవి,పి.వి.సోదరుల కుమారులు పి.వి .శరత్ పి.వి.మదన్ మోహన్ తో వంగరలో పాఠశాల ఏర్పాటుకు గల కారణాలు .దేశ ప్రధానిగా తమ తండ్రి పి.వి.వున్న సమయంలో రాష్ట్రంలో డా.రంగారావు విద్యా మంత్రిగా పని చేశారు.విద్యార్థులుగా తీర్చిదిద్దిన సంగతి గుర్తు చేశారు.పాఠశాల ప్రిన్సిపాల్ సుల్తానా ఉపాధ్యాయిని భార్గవి ప్రభుత్వం ద్వార తమకు ప్రయోగశాల కొరకు గాను పరికరాలు అందినప్పటికి ఫర్నిచర్ లేనందున ఉపయోగ పడని అంశాన్ని ప్రభాకర్ రావు దృష్టికి తేగా ఫర్నిచర్ అందించేందుకు హామీ యిచ్చి డెబ్బై వేల విలువైన ఫర్నిచర్ అందచేశారు.

## ఎస్‌సి కాలనీ వరకు బస్ సౌకర్యం కల్పించాలని వినతి

**ప్రజాపక్షం/వేలేరు:** వేలేరు మండలంలోని పీచర గ్రామంలోని ఎస్‌సీ కాలనీవరకు బస్ సౌకర్యం కల్పించాలని సర్పంచ్ మరిజె అనిత నర్సింగారావు శనివారం హనుమకొండ జిల్లా బస్ డిపో మేనేజర్‌ను మర్యాదపూర్వకముగా కలిసి వినతిపత్రం సమర్పించారు.ఈసందర్భంగా అనితనర్సింగారావు మాట్లాడుతూ హనుమకొండ బస్ స్టేషన్‌నుండి బయలు దేరిన బస్ వేలేరు మీదుగా పీచరగ్రామంలోని గాంధీ సెంటరువరకు రావడం వలన ఎస్‌సీ కాలనీ వాసులు సుదూరంగా బయలు దేరి గాంధీ సెంటరుకు వచ్చే సమయానికి సకాలంలో బస్‌సౌకర్యం లభించక పోవడంతో అవస్థలు పడుతున్న నేపధ్యంలో కాలనీ వాసులకు బస్ సౌకర్యం కల్పించాలని డిపో మేనేజర్‌ను కోరామని తెలిపారు.కార్యక్రమంలో మాజీజడ్‌పిటిసి కీర్తి వెంకటేశ్వర్లు,కొయ్యడ మహెందర్ తదితరులు పాల్గొన్నారు.

# ‘జీ రాంజీ’ ఉపాధి పథకం రద్దు చేయాలి

### ఎఐకెఎంఎస్ జాతీయ అధ్యక్షుడు వేములపల్లి వెంకట్రామయ్య




**ప్రజాపక్షం/హనుమకొండ :** కేంద్రం తీసుకొచ్చిన జీ రాంజీ ఉపాధి పథకమును రద్దు చేయాలని ఏఐకేఎంఎస్ జాతీయ అధ్యక్షులు వేములపల్లి వెంకట్రామయ్య డిమాండ్ చేశారు. అఖిలభారత రైతు కూలి సంఘం ఏఐకేఎంఎస్ రాష్ట్ర కార్యవర్గ సమావేశం జనవరి రెండు మూడు తేదీలలో సంఘ అధ్యక్షులు మామిడాల బిక్షపతి అధ్యక్షతన వరంగల్ లో జరిగింది.ఈ సమావేశానికి ఏఐకేఎంఎస్ జాతీయ అధ్యక్షులు వేములపల్లి వెంకట్రామయ్య ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన జీ రాంజీ ఉపాధి పథకమును రద్దు చేయాలని, ఇప్పటికే అమలులో ఉన్న మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ చట్టాన్ని అమలు చేయాలని, జాబ్ కార్డు ఉన్న వారికి 200 కల్పించాలని ఒక రోజు వేతనం 600 రూపాయలు ఇవ్వాలని కేంద్ర ప్రభుత్వాన్ని వారు డిమాండ్ చేశారు , ఈ చట్టాన్ని, రద్దు చేస్తూ, ఈనెల 5వ తేదీన గ్రామ సభలో తీర్మానం చేయాలని అట్లాగే సంక్రాంతి భోగి మంటలో ఈ చట్టప్రతులను దగ్ధం చేయాలని రాష్ట్ర ప్రజలకు వారు పిలుపునిచ్చారు.1966 లో చేసిన విత్తన చట్టం 1983 సంవత్సరంలో రూపొందించబడిన విత్తన నియంత్రణ ఆర్డర్ ను కేంద్ర ప్రభుత్వము తొక్కి పెడుతున్నదని రాజ్యాంగపరంగా వ్యవసాయ రంగంపై రాష్ట్రాలకు ఉండే హక్కులను, హరించి వేస్తున్నదని వారు ఆరోపించారు.బహుళ జాతి విత్తన సంస్థలైన మోన్సాంటో డ్యూ పాయింట్ కార్గిల్ లాంటి సంస్థలకు విత్తనం ఉత్పత్తి నీ కట్టబెట్టడం కోసమే కేంద్ర ప్రభుత్వం బిల్లు తీసుకు వస్తుందని వారన్నారు. ప్రజలకు ఉపయోగపడే అత్యవసర సర్వీసుల లో భాగమైన విద్యుత్, రంగం ను ప్రజల నుండి దూరం చేస్తూ మోడీ ప్రభుత్వం ప్రైవేటు కంపెనీలకు అనుకూలంగా బిల్లు తీసుకువస్తుందని విమర్శించారు.దీనివల్ల ప్రీపెయిడ్ పద్ధతి ద్వారా విద్యుత్తును రైతులు కొనుగోలు చేయాల్సి వస్తుందని వారు ఆవేదన వ్యక్తం చేశారు.రబి సీజన్లో కూడా రైతులకు యూరియా అందించడంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు విఫలమయ్యాయని రైతులకు సరిపడా యూరియాను అందించాలని అలాగే రామగుండం ఎరువుల ఫ్యాక్టరీలో ఉత్పత్తి అయ్యే ఎరువులను ప్రథమ ప్రాముఖ్యతగా తెలంగాణ రైతుల కేటాయించాలని వారు డిమాండ్ చేశారు.కృష్ణా గోదావరి నదుల పరివాహక ప్రాంతాల్లో కరువు పేదరికం పునాదిగా నీటి పంపిణీ జరగాలని వారు డిమాండ్ చేశారు.ఈ సమావేశంలో సంఘం గౌరవ అధ్యక్షులు వి కోటేశ్వరరావు ప్రధాన కార్యదర్శి మండల వెంకన్న, నాయకులు బండారి ఐలయ్య గుజ్జు దేవేందర్, నందగిరి వెంకటేశ్వర్లు, డేవిడ్ కుమార్, తుపాకుల నాగేశ్వర రావు,వరంగల్ ఉమ్మడి జిల్లా ప్రధాన కార్యదర్శి రాచర్ల బాల రాజు ఉపాధ్యక్షులు బొమ్మిడ సాంబయ్య, ఐఎఫ్టియు జిల్లా అధ్యక్షుడు గంగుల దయాకర్ పాల్గొన్నారు.

# గ్రామాభివృద్ధిపై సర్పంచ్ సమావేశం

**ప్రజాపక్షం/ఖానాపూర్:** ఖానాపురం మేజర్ గ్రామ పంచాయతీ వేదికగా మొట్టమొదటి సాధారణ సర్వసభ్య సమావేశం సర్పంచ్ దాసరి రమేష్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా సాధారణ సర్వసభ్య సమావేశంలో సర్పంచ్ దాసరి రమేష్ మాట్లాడతూ వేసవి కాలంలో సమృద్ధిగా గ్రామ ప్రజలకు తాగునీటిని అందించడం కోసం అవసరమైన చోట్ల బోర్లు వేసి గ్రామంలో తాగునీటిని పుష్కలంగా అందించాలని అన్నారు. అలాగే పారిశుధ్య పనులు చేపట్టి రోడ్లపై మట్టి లేకుండా ఊడ్చి స్వచ్ఛ గ్రామంగా తీర్చిదిద్దాలని అన్నారు. రాత్రి వేళల్లో చీకటి వాతావరణం ఉండకుండా వీధిలైట్లను పునరుద్దరించాలని, గ్రామంలో ప్రజలకు అందుబాటులో ఉండాలని హజరైన పాలకవర్గం తీర్మానం చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్డబ్ల్యూఎస్ ఏఈ మౌనిక, సెక్రటరీ సుప్రజ, ఉప సర్పంచ్ ఉప్పు రాజు, వార్డు సభ్యులు పల్నాటి నిర్మల, కందుల రమాదేవి, కామిశెట్టి లక్ష్మి, గుండ్లపెల్లి విజయ్, వేములపల్లి వెంకట ప్రసాద్ రావు, చలికంటి మల్లికార్జున్, భూక్య స్రవంతి, ఈలపొంగు కొమురమ్మ, అరిఫా, ఎండి అజహార్, గుండ్లపల్లి మంజుల, పాల్గొన్నారు.

# మృతుల కుటుంబాలకు ఎంపికావ్య పరామర్శ



**ప్రజాపక్షం/స్టేషన్ ఘన్ పూర్ :** స్టేషన్ ఘనపూర్ పట్టణ కేంద్రంలోని మోడల్ కాలనీలో ఇటీవల రోడ్డు ప్రమాదంలో మరణించిన గట్టు రాకేష్ గారి చిత్రపటానికి పూలమాల వేసిన వాళ్ళు అర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను ఏంపీ పరామర్శించారు. అనంతరం జఫర్గడ్ మండలం ఉప్పుగల్ గ్రామానికి చెందిన రొయ్యల అనిల్, చిల్లర బాలకృష్ణ ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో మరణించగా వారి నివాసానికి చేరుకుని చిత్రపటాలకు వరంగల్ పార్లమెంట్ సభ్యులు డాక్టర్ కడియం కావ్య పూలమా వేసి నివాళులర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను ఎంపీ పరామర్శించారు. ఈ సందర్భంగా మృతుల కుటుంబానికి ఎంపీ ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ, కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు. వారికి ఎల్లప్పుడూ అండగా ఉంటామని భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రజాప్రతినిధులకు నాగూర్ల వెంకన్న సన్మానం

**ప్రజాపక్షం/నడికూడ :** నూతనంగా ఎన్నికైన ఆరెకుల ముద్దు బిడ్డలు నడికూడ గ్రామ సర్పంచ్ కుడ్ల మలహలరావు,వరికోల్ గ్రామ ఉప సర్పంచ్ మురాల భుజంగరావులకు హనుమకొండ లోని భవానినగర్ లో ఆరే సంక్షేమ సంఘం రాష్ట్ర గౌరవ అధ్యక్షులు నాగూర్ల వెంకటేశ్వరరావుని మర్యాదపూర్వకంగా కలిసి పూల మొక్క అందజేశారు.తదనంతరం నడికూడ సర్పంచ్ మలహల్ రావు,వరికోల్ ఉపసర్పంచ్ భుజంగారావులను శాలువాలతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపిన నాగూర్ల వెంకన్న .అ లాగే రాష్ట్ర జిల్లా కమిటీ సభ్యులు పలువురు శు భాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆరెకుల మండల అధ్యక్షులు లోకటి నగేష్,జిల్లా ఉ పాధ్యక్షులు వరికెల కిషన్ రావు,నడికూడ ఆరెకు ల యువ నాయకులు మోకిడి రాజు పాల్గొన్నారు.

# హనుమకొండ, వరంగల్ రెండు జిల్లాలను కలిపి ఒకే జిల్లాగా మార్చండి

## తెలంగాణ జన సమితి రాష్ట్ర ఉపాధ్యక్షుడు అంబటి శ్రీనివాస్

**ప్రజాపక్షం/హనుమకొండ :** చారిత్రక నగరంగా ఉన్న వరంగల్ ను హనుమకొండ, వరంగల్ జిల్లాలుగా విభజించి వరంగల్ మహానగరంతో పాటు, హనుమకొండ, వరంగల్ జిల్లాల అభివృద్ధిని కుంగ దీసారని రెండు జిల్లాల అభివృద్ధిని దృష్టిలో పెట్టుకొని హనుమకొండ, వరంగల్ జిల్లాలను కలిపి వరంగల్ జిల్లాగా మార్చాలని తెలంగాణ జన సమితి రాష్ట్ర ఉపాధ్యక్షులు అంబటి శ్రీనివాస్ అన్నారు. రెండు జిల్లాల జన సమితి ఆధ్వర్యంలో శనివారం హనుమకొండ జిల్లా కేంద్రం ప్రెస్ క్లబ్ లో జరిగిన పాత్రికేయ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడితే వరంగల్ నగరం హైదరాబాద్ మహానగరం లాగా ఎదిగి అతిపెద్ద అభివృద్ధి కేంద్రంగా ఏర్పడుతుందని నిరుద్యోగులు, విద్యార్థులు ఉద్యోగులు బుద్ధి జీవులు ఆశించారని, ప్రత్యేక రాష్ట్ర ఉద్యమ సమయంలో వరంగల్ కేంద్రంగా ఉద్యమకారులు, వ్యాపారస్తులు యువత ఆశలు పెంచుకున్నారని, కానీ తెలంగాణ రాష్ట్ర ఏర్పడిన తర్వాత కల్వకుంట్ల పాలనలో వరంగల్ ను ఆరు ముక్కలు చేసి దీని చారిత్రక నేపథ్యాన్ని సమాజం భౌగోళిక ఐక్యతను అభివృద్ధి క్రమాన్ని రాజకీయ చైతన్యాన్ని, సాంస్కృతిక గంభీరత్వాన్ని ధ్వంసం చేసారని అన్నారు. విద్యార్థులు, ఉద్యోగులు, మేధావులు నగరాన్ని విభజించ కూడదని ఉద్యమాలు చేసినా జిల్లా నాయకులు రాష్ట్ర పాలకులు పట్టించుకోలేదని చెప్పారు. ఉమ్మడి జిల్లాకు చెందిన ప్రజా ప్రతినిధులందరూ విభేదాలను విస్మరించి ప్రజల ఆకాంక్షలను నెరవేర్చే దిశలో సమిష్టిగా కృషి చేయాలని, 19 శాసనసభ నియోజకవర్గాల పరిధి గల హైదరాబాద్ జిల్లాలో ఉన్నాయని, కె సి ఆర్ ముఖ్యమంత్రి గా ఏ ఇతర జిల్లా కేంద్రాలను కూడా ఈ విధంగా మొక్కలు చెక్కలుగా విభజించలేదని అన్నారు.ఈ పాత్రికేయ సమావేశంలో టీజేఎస్ హనుమకొండ జిల్లా అధ్యక్షులు చిల్లా రాజేంద్రప్రసాద్, టీజేఎస్ వరంగల్ జిల్లా అధ్యక్షులు జావీద్, టిజెఎస్ నాయకులు శ్రీనివాస్ పతి, ప్రభాకర్, రాధాకిషన్, కుమ్మరి రాజు తదితరులు పాల్గొన్నారు

# మండల ఉప సర్పంచుల ఫోరం అధ్యక్షుడిగా ఆళ్ల దేవేందర్



**ప్రజాపక్షం/హసన్ పర్తి :** మండలంలోని 15 గ్రామ పంచాయతీల మండల ఉపసర్పంచుల ఫోరం అధ్యక్షుని గా సూదనపల్లి ఉప సర్పంచ్ ఆళ్ల దేవేందర్ ను ఏకగ్రీవ ంగా నియమించారు.వర్ధన్నపేట శాసనసభ్యులు వి శ్రాంత ఐపీఎస్ అధికారి కె.ఆర్ నాగరాజ్ ఆదేశాల మే రకు హనుమ కొండ జిల్లా హసన్ పర్తి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పోరెడ్డి మహేందర్ రెడ్డి, జిల్లా బ్లాక్ కాంగ్రెస్, ఆత్మకూర్ మార్కెట్ వైస్ చైర్మన్ తంగళ్ళపల్లి తిరుపతి ఆధ్వర్యంలో శనివారం హసన్ పర్తి మండల పరిధి లోని15 గ్రామ పంచాయితీల ఉపసర్పంచ్ లందరూ కలిసి ఉప సర్పంచ్ లఫోరం అధ్యక్షులుగా సూదన్ పల్లి ఉప సర్పంచ్ ఆళ్ళ దేవేందర్, ఉపాధ్యక్షులుగా మల్లారెడ్డిపల్లి ఉపసర్పంచ్ ఒంటెల కుమారస్వామి, ఉప సర్పంచ్ ఫోరం కార్యదర్శిగా హెచ్ సిఎన్ తండా ఉప సర్పంచ్ సునావత్ అనిల్ నాయక్ లనుఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా మండల ఉప సర్పంచ్ లఫోరం అధ్యక్షులుగా ఆళ్ల దేవేందర్ మాట్లాడుతూ తనను ఉపసర్పంచ్ మండల ఫోరం అధ్యక్షులుగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నందుకు సహకరించిన శాసనసభ్యులు ఎమ్మెల్యే నాగరాజుకు, వరంగల్ అర్బన్ జిల్లా యూత్ ప్రెసిడెంట్ కెఆర్ దిలీప్ రాజుకు,వర్ధన్నపేట యూత్ అధ్యక్షులు ఆవుల పవన్ కు 9 గ్రామాల ఉపసర్పంచులకు హృదయపూర్వక అభినందనలు తెలియజేశారు.

# డిటిఎఫ్ క్యాలెండర్, డైరీల ఆవిష్కరణ



**ప్రజాపక్షం/నెక్కొండ:** నెక్కొండ ప్రాథమిక పాఠశాలలో డెమోక్రటిక్ టీచర్స్ ఫెడరేషన్ సంఘం ఆధ్వర్యంలో క్యాలెండర్, డైరీల ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా నెక్కొండ మేజర్ గ్రామ సర్పంచ్ పెండ్యాల హరిప్రసాద్ హజరై, నెక్కొండ కాంప్లెక్స్ హెడ్మాస్టర్ శ్రీదేవితో కలిసి క్యాలెండర్ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సర్పంచ్ పెండ్యాల హరిప్రసాద్ మాట్లాడుతూ ఉపాధ్యాయ వృత్తి పవిత్రమైందని, ప్రభుత్వ పాఠశాలల్లో చదివే పేద విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించడం ప్రతి ఉపాధ్యాయుడి బాధ్యత అని అన్నారు. అనంతరం డిటిఎఫ్ రాష్ట్ర కౌన్సిలర్ బి జాన్ నాయక్ మాట్లాడుతూ డిటిఎఫ్ సంఘం సామాజిక స్పృహతో పాటు నిబద్దత కలిసిన ఉపాధ్యాయ సంఘమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డిటిఎఫ్ మండల అధ్యక్షుడు బాలాజీ, ప్రధాన కార్యదర్శి కుమారస్వామి, ఎస్ఎంసి చైర్మన్ బి వినోద్, నెక్కొండ గ్రామ పంచాయతీ ఈఓ దయ్యాల సదానందం, సింగం ప్రశాంత్, వార్డు సభ్యుడు శ్రీకాంత్తో పాటు ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

# పొగమంచులో రాత్రి, తెల్లవారుజామున ప్రయాణాలొద్దు

## వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్




**ప్రజాపక్షం /వరంగల్ క్రైమ్ :** వాతావరణంలో పొగమంచు తీవ్రత పెరగటంతో వీలైనంత వాహనదారులు రాత్రి, తెల్లవారుజామున ప్రయాణాలు చేయద్దని వరంగల్ పోలీస్ కమిషనర్ ప్రజలకు సూచించారు. వాతావరణంలో పొగమంచు తీవ్రత పెరగడం కారణంగా జరిగిన రోడ్డు ప్రమాదాల నేపథ్యంలో ప్రజలను వరంగల్ పోలీస్ కమిషనర్ ప్రకటన చేస్తూ. రాత్రి, తెల్లవారుజామున దట్టమైన పొగమంచు కారణంగా రహదారులపై ఎదురుగా వచ్చే వాహనాలు, పాదాచారులను గుర్తించడం, వీక్షించే సామర్థ్యం తక్కువుగా వుంటుంది. ఈ సమయంలో చిన్నపాటి నిర్లక్ష్యం కూడా పెద్ద ప్రమాదాలకు దారితీసే అవకాశాలు ఉన్నందున, ప్రజలు అత్యవసరమైతే తప్ప ఈ సమయాల్లో ప్రయాణాలను మానుకోగలరని వరంగల్ సీపీ ప్రజలకు విజ్ఞప్తి చేశారు.అలాగే పొగమంచు ఎక్కువగా ఉండే సమయంలో వాహనాలు నడుపుతున్నప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలను సీపీ సూచింస్తూ. వాహనాలను వేగంగా నడపొద్దని, వాహనదారులు శ్రద్ధతో, నిదానంగా ప్రయాణించాలి. తక్కువ వీక్షించే సామర్థ్యం కారణంగా ఇతర వాహనాలు, పాదచారులు, మలుపులు, రోడ్డు విభాగాలు సరిగా కనిపించక ప్రమాదాలు సంభవించే అవకాశం ఉన్నందున, హెడ్‌లైట్లను లో బీమ్‌లో ఉంచి, ఫాగ్ లైట్లను వాడాలని సూచించారు.అత్యవసర సమయాల్లో ప్రయాణం తప్పనిసరి అయితే వాహనాల స్థితిని ముందుగానే తనిఖీ చేసుకోవంతో పాటు ముఖ్యంగా బ్రేకులు, లైట్లు, టైర్లు సరిగా ఉన్నాయో లేదో సరి చూసుకోవాలని. డ్రైవింగ్ సమయంలో మొబైల్ ఫోన్ వినియోగం, ఆకస్మికంగా ఓవర్‌టేక్ చేయడం, ట్రాఫిక్ నియమాలు ఉల్లంఘించడం వంటి ప్రమాదకరమైన చర్యలకు పాల్పడవద్దని. పోలీసుల సూచనలతో పాటు ట్రాఫిక్ నిబంధనలను పాటిస్తూ వాహనదారులు వారి గమ్యస్థానాలకు క్షేమంగా చేరుకోవడమే వరంగల్ పోలీస్ కమిషనర్ ప్రధాన లక్ష్యమని సీపీ వెల్లడించారు.

# సేవారంగంలో లయన్స్‌క్లబ్ ముందంజ

**ప్రజాపక్షం/జఫర్‌గడ్:** సమాజంలో అవసరార్థులను ఆదుకోవాలని సంకల్పం కలిగి సేవ చేయాలని అభిలాష గల ప్రతి ఒక్కరు లయన్స్ ఇంటర్నేషనల్ సంస్థలో సభ్యులుగా చేరాలని లయన్స్ జిల్లా గవర్నర్ లయన్ డా. చంద్రశేఖర్ ఆర్య కోరారు. శనివారం లయన్స్ క్లబ్ జాఫర్‌గడ్ ధృవపత్రం చార్టర్ ప్రధానం చేశారు. క్లబ్ విస్తరణ చైర్మన్ సెకండ్ వైస్ జిల్లా గవర్నర్ లయన్ పుట్ట హరికిషన్ రెడ్డి అధ్యక్షతన జరిగిన సమావేశంలో లయన్స్ గవర్నర్ పాల్గొని మాట్లాడుతూ ప్రపంచ వ్యాప్తంగా విస్తరించి అవసరార్థులకు సేవ చేస్తున్న లయన్స్ వసుదైక కుటుంబంలో మండల కేంద్రం జాఫర్‌గడ్‌లో క్లబ్ విస్తరణ చేయుటకు ముందుకు వచ్చిన లయన్స్‌క్లబ్ ఘనపూర్ సభ్యులను అభినందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా చీఫ్ కోఆర్డినేటర్ కన్న పరుశరాములు, గ్యాట్ లీడర్స్ యాదగిరి, రమణారెడ్డి, సుభాష్, జోన్ చైర్మన్ కరుణాకర్‌రెడ్డి, కార్యదర్శి పాల్గొన్నారు.

# విద్యార్థులు ఉన్నత శిఖరాలకు చేరాలి

**ప్రజాపక్షం/రాయపర్తి:** విద్యార్థులు క్రమశిక్షణతో చదివి ఉన్నత శిఖరాలకు చేరాలని సర్పంచ్ గారే సహేంద్ర బిక్షపతి అన్నారు. మండల కేంద్రంఓలని తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల, కళాశాలను శనివారం సందర్శించారు. పాఠశాల పరిసరాలను క్షుణ్ణంగా పరిశీలిచి విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ సహేంద్ర బిక్షపతి మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణతో చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని, గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని కోరారు. పాఠశాల అభివృద్ధికి తన వంతు సహకారం ఎప్పుడూ ఉంటుందని, మౌళిక సదుపాయాల కల్పనకు ప్రాధాన్యత ఇస్తామని అన్నారు. అనంతరం సర్పంచ్‌ను ప్రిన్సిపల్ సరిత అభినందించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్‌ను విమర్శించే నైతిక అర్హత బిఆర్ఎస్‌కు లేదు

**ప్రజాపక్షం/నెక్కొండ:** నెక్కొండ మండల కేంద్రంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో నెక్కొండ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బక్కి అశోక్, నెక్కొండ మేజర్ గ్రామ పంచాయతీ సర్పంచ్ పెండ్యాల హరిప్రసాద్ బిఆర్ఎస్ నాయకులపై తీవ్ర విమర్శలు చేశారు. గత పదేళ్ళ పాలనలో ఒక్క డబుల్ బెడ్రూం ఇల్లు కూడా ఇవ్వని బిఆర్ఎస్ నాయకులు, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ఇండ్లు మంజూరు చేయడాన్ని చూసి చూడనట్లు వ్యవహరించడం సిగ్గుచేటని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మార్చి తర్వాత రెండవ విడత ఇందిరమ్మ ఇండ్లు ఇస్తామని ప్రకటించారని, ఇంకా మార్చి నెల కూడా రాకముందే బిఆర్ఎస్ విమర్శలు చేయడం దురద్దేశపూరితమని పేర్కొన్నారు. రైతు బీమా అమల్లో ఉన్నప్పటికి అవగాహన లేకుండా బిఆర్ఎస్ నాయకులు అసత్య ప్రచారాలు చేస్తున్నారని మండిపడ్డారు. కేసిఆర్ పాలనలో రాష్ట్రాన్ని అప్పుల పాలు చేశారని, ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం సంక్షేమ పథకాలు కొనసాగిస్తూ రైతు భరోసా నిధులు కూడా జమ చేస్తోందని గుర్తు చేశారు. ఇందిరమ్మ ఇండ్లు, సన్నబియ్యం, కొత్త రేషన్‌కార్డులు, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, రూ.500 గ్యాస్ సిలిండర్, మహిళలకు ఉచిత బస్సు వంటి హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తోందని తెలిపారు. యూరియా కొరత కేంద్ర ప్రభుత్వ బాధ్యత అని, అయినప్పటికి రాష్ట్ర ప్రభుత్వం రైతులకు యూరియా అందించేందుకు కృషి చేస్తుందని చెప్పారు. ప్రజలు అన్ని విషయాలు గమనిస్తున్నారని, బిఆర్ఎస్ చౌకబారు రాజకీయాలు మానుకోవాలని సూచించారు. కార్యక్రమంలో పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# అర్చక ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలి

**ప్రజాపక్షం/పాలకుర్తి:** హైధరాబాద్ నుండి కొండగట్టుకు వెళ్తున్న సందర్భంగా వరంగల్ హరిత హోటల్‌లో ఆగిన తెలంగాణ రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజ రామయ్యర్, దేవాదాయ ధర్మాదాయ శాఖ రాష్ట్ర డైరక్టర్ డా. ఎస్ హరీష్, ఆగమ సలహాదారులు గోవింద హరినీని రాష్ట్ర అర్చక ఉద్యోగ జేఏసీ చైర్మన్ గంగు ఉపేంద్ర శర్మ, రాష్ట్ర అర్చక ఉద్యోగ జేఏసీ కన్వీనర్ డీవీఆర్ శర్మ, ఇతర అర్చక సంఘాల నాయకులు వారిని కలిసి అర్చక ఉద్యోగ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ వినతిపత్రం అందించడం జరిగింది. అనంతరం అధికారులు మాట్లాడుతూ మంత్రి కొండా సురేఖతో సీఎం సహకారంతో రూ.2లక్షల గ్రాడ్యుటీని రూ.8లక్షలకు పెంచడం జరిగిందని, ఇంకా అనేక సంక్షేమ కార్యక్రమాలు కూడా శ్రీకారం చుట్టామని త్వరలో రాష్ట్రస్థాయిలో అర్చక ఉద్యోగుల సంఘాలతో సమావేశం ఏర్పాటుచేసి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామన్నారు.

## ఉత్తమ ఉపాధ్యాయినిగా భూక్య శోభ

**ప్రజాపక్షం/కొడకండ్ల:** జాతీయ మహిళా ఉపాధ్యాయ దినోత్సవ సందర్భంగా పాఠ శాల విద్యాశాఖ జనగామ వారిచే కొడకండ్ల గురుకులంలో సాంఘిక శాస్త్రం బోధిస్తున్న భూక్య శోభ జిల్లా స్థాయి ఉత్తమ ఉపాధ్యా యురాలిగా ఎంపికైందని ప్రిన్సిపల్ తమ్మి దిలీప్ కుమార్ తెలిపారు. శనివారం ఐడీ ఓసీ యందు నిర్వహించిన ఈ కార్యక్ర మంలో జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్‌చే అవార్డు అందుకుందని తెలిపారు.

## మహిళా ఉపాధ్యాయ దినోత్సవం

**ప్రజాపక్షం/జనగామ:**చదువుల తల్లి సావిత్రి బాయి పూలే జయంతి సందర్భంగా శనివారం మహిళా దినోత్సవం ఘనంగా నిర్వయించారు. టిఎస్‌యుటిఎఫ్ ఆధ్వ ర్యంలో జరిగిన కార్యక్రమంలో టిఎస్‌యూ టిఎఫ్ జిల్లా అధ్యక్షులు చంద్రశేఖర్‌రావు మట్లాడారు. సావిత్రి బాయ్ పూలే మహిళ చదువుల కోసం ఎంతో కృషి చేశారన్నారు. ఆమే జయంతి రోజు మహిళా ఉపాధ్యాయ దినోత్సవం నిర్వయించడం జరుగుతుంద న్నారు. మహిళకు విద్య నేర్పడం ఏంటని నాటి చాందసవాదులు ఆ కుటుంబంపై తీవ్రమైన ఒత్తిడి తెచ్చారని, దాడులు చేశార న్నారు. ఎన్నో అవమానాలకు గురి చేసినా సావిత్రి బాయ్ పూలే పాఠశాలకు వెల్లె సమ యంలో పేడతో కొట్టినా కూడా తమ ప్రయ త్నాన్ని ఆపలేదన్నారు. ఆ మహోనీయ దంప తులు సమాజయంలో మార్పు కోసం తమ జీవితాలను ఫణంగా పెట్టి పోరాడిన ఫలితం గానే నేడు భారత సమాజంలోని మహిళా లోకం అంతా ఈ రోజు ఈ స్థితిలో ఉంద న్నారు. ఇంతటి త్యాశీలి జయంతిని మహిళా ఉపాధ్యాయ దినోత్సవంగా ప్రక టించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూనే ఉన్నామన్నారు. ఆ మహోనీయురాలిని స్ఫూర్తిగా తీసుకొని మనందరం అమె మాటలో నడవడమే అమెకు చేసే నిజమైన నివాళి అన్నారు. ఈ కార్యక్రమంలో ఎఫ్‌డ బ్ల్యూఫ్ డైరెక్టర్ శ్రీనివాసరావు, కన్వీనర్ కృష్ణ, కనకయ్య, ఉప్పలయ్య, శ్రీనివాస్, రవీందర్, భాస్కర్, మహేష్, హిమబిందు, మమత, నర్సమ్మ, కృష్ణవేణి, శైలజ తదిత రులు పాల్గొన్నారు.

**ఎంఆర్‌పిఎస్ ఆధ్వర్యంలో**

ఎంఆర్‌పిఎస్‌ఆధ్వర్యంలో సావిత్రి బాయ్ పూలే జయంతి జరిగింది. ఈ సందర్భంగా ఎంఆర్‌పిఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాగల్ల ఉపేందర్ పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో విహెచ్‌పిఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తాళ్లపల్లి కుమార్, ఎంఎస్‌పి జిల్లా సీనియర్ నాయకులు గువ్వల రవి, ఉపాధ్య క్షులు బిర్రు నగేష్, గడ్డం సోమరాజు, పాకాల కుమారస్వామి, కంతి చరణ్, మేడ సుధాకర్, పండ్ల బాలనర్సయ్య, జీడిగల్ల విజయ్, బొట్ల యాకూబ్, కృష్ణమూర్తి, రఘు, అనిల్‌కుమార్ పాల్గొన్నారు.

**కరెన్సీపై అంబేద్కర్ ఫోటో సాధన సమితీ ఆధ్వర్యంలో**

కరెన్సీపై అంబేద్కర్ ఫోటో సాధన సమితీ ఆ ధ్వరయలో సావిత్రిబాయ్ పూలే జయంతి జ రిగింది. అంబేద్కర్ చౌరస్తాలో అమె చిత్ర ప టానికి పూలమాల వేసి నివాళ్లు అర్పించా రు. ఆమెనే ఆదర్శంగా చేసుకొని నేడు మహి ళలు చదువుల్లో రాణించడంతో పాటు అన్ని రంగాల్లో ముందుంటున్నారన్నారు. ఈ కా ర్యక్రమంలో కరెన్సీపై అంబేద్కర్ ఫోటో సా దన సమితీ జిల్లా అధ్యక్షులు పులి శేఖర్, మ చ్చ కుమార్, తాళ్లపల్లి ఎల్లేష్, ఊడుగుల సా గర్, తదితరులు పాల్గొన్నారు.

## ఓటర్ లిస్టును సవరణ చేసిన తర్వాతే ఎన్నికలు

**ప్రజాపక్షం/భూపాలపల్లి :**భూపాలపల్లి మున్సిపాలిటీ లోని 22 వార్డు 2141 ఉన్న ఓటర్ ఓరుగంటి లక్ష్మి లిస్టులో పేర్లను తొలగించడం, నకిలీ ఓట్లను నమోదు చేయడం ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధమని, ఓటర్ లిస్టు ను సవరణ చేసిన తర్వాతనే ఎన్నికలు నిర్వహించాలని భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణ రెడ్డి అన్నారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రం లోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేక రుల సమావేశంలో మాజీ ఎమ్మెల్యే గండ్ర మాట్లాడుతూ, భూపాలపల్లి లో ఉన్న ఓటర్ లిస్టులో అనేక లోపాలు ఉన్నాయని చిట్యాల మండలం రాఘవపూర్ ఓట్లు భూపా లపల్లి జిల్లా కేంద్రంలో నమోదు చేశారన్నారు. ఒకే ఇంటి నెంబర్ పై దాదాపు 150 ఓట్లు ఉన్నాయని, ఇలాంటి ఓట్లు ఒక్క 22 వ వార్డులోనే 2150/1, 291, 291/46, 2141 ఇంటి నెంబర్ల పై దాదాపు 500 పైన నకిలీ ఓట్లు ఉన్నాయని, అదే విధంగా ఇతర ప్రాంతాల చిరునామాల తో నమోదైన ఓట్లు ఉన్నాయని ఆరోపించారు. ఎన్నికల కమిషన్ తక్షణమే ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి సమగ్ర విచారణ జరిపి నకిలీ ఓట్లను తొలగించాలని డిమాండ్ చేశారు. ఇతర మండలాల ఓట్లను నమోదు చేశారని తెలిపారు. 22, 5, 8 వ వార్డులో ఇట్లా ఓటర్ లిస్టులో అనేక తప్పిదాలు ఉన్నాయని వాటిని సవరించా లని ఆర్డీవోకు వివరించడం జరిగిందన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వ అధికారులు జిల్లా కలెక్టర్ స్పందించి వెంటనే ఓటర్ లిస్టు సమగ్ర విచారణ జరిపి సవరించా లని,లేదంటే న్యాయస్థా నాలను ఆశ్రయించి, అవసర మైతే ఎన్నికలు నిలిపివేస్తామని ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే హెచ్చరించారు.

**టిఆర్ఎస్ లో చేరికలు**

భూపాలపల్లి జిల్లా కేంద్రం లోని బిఆర్ఎస్ పార్టీ జిల్లా కార్యాల యంలో మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణా రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీకి చెందిన పలువురు నాయకులు బిఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా నోముల సంతోష్, చిలువేరు రమేష్, కడప ప్రియాంక, పుల్లా రాజేందర్, జీడీ సమ్మి తదితరులు బిఆర్ఎస్ పార్టీ సిద్ధాంతాలు, ప్రజాహిత కార్యక్రమాలకు ఆకర్షితులై పార్టీలో చేరుతున్నట్లు తెలిపారు.పార్టీలో చేరిన నాయకు లకు గండ్ర వెంకట రమణా రెడ్డి పార్టీ కండువాలు కప్పి హార్దికంగా ఆహ్వానించారు. ఈ సమావేశంలో మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ గండ్ర హరీష్ రెడ్డి, మాజీ ఎంపీపీ కళ్లెపు రఘుపతిరావు, బిఆర్ఎస్ నాయకులు సెగ్గం సిద్ధు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

## చంద్రబోస్ విగ్రహ పునర్మాణానికి శంకుస్థాపన

**ప్రజాపక్షం/వేలేరు:** వేలేరు మండలకేంద్రంలోని సుభాష్ నగర్ కాలనీలొ నెలకొన్న స్వాతంత్ర సమరయోధుడు సు భాష్ చంద్రబోస్ విగ్రహాన్ని రోడ్డు వెడల్పు కార్యక్రమంలో భాగంగా తీసిప్రక్కన పెట్టి పునర్ నిర్మాణం చేయక దా దాపుగా రెండు సంవత్సరాలు కావస్తున్న తరుణంలో నూ తన సర్పంచ్‌గా అధికారం చేపట్టిన బిల్ల యాదగిరి నేతృ త్వంలో తమపాలకవర్గం తీర్మాణంతో సుభాష్ చంద్రబోస్ విగ్రహాన్ని అదేస్థలంలో పునర్ నిర్మాణం చేయడం కోసం శనివారం సుభాష్ నగర్ కాలనీలో పాలకమండలి గ్రామ స్తుల ఆధ్వర్యంలో శంకుస్థాపన చేయడం జరిగిం దని స ర్పంచ్ బిల్ల యాదగిరి తెలిపారు.అనంతరం మండ ల కేంద్రం శివారులోని ఆవాస గ్రామమైన ఉప్పరపల్లిలోని వృద్దులకు,వికలాంగులు ప్రతినెలా ఉప్పరపల్లి నుండి వేలే రుకు పెన్షన్ కోసం రావడం ఇబ్బందిపడుతున్నారని ఎ న్నికల సమయంలో గమనించి వారికి ఈగ్రామంలోనే పె న్షన్ సౌకర్యం కల్పిస్తానని ఇచ్చిన హామీమేరకు ఉప్ప ర పల్లిలోనే పెన్షన్ సౌకర్యం కల్పించడం జరిగిందని అన్నా రు.ఈసంధర్భంగా సర్పంచ్ బిల్ల యాదగిరి మాట్లాడుతూ వేలేరు గ్రామఅభివృద్ధికోసం స్టేషన్ ఘన్‌పూర్ ఎంఎల్ఏ కడియం శ్రీహరి సహాయ సహ కారాలతో గ్రామం లోఅర్హులైన నిరుపేదలకు ఇందిర మ్మఇండ్ల నిర్మాణం ,ప్రభుత్వపాఠశాల ప్రహారిగోడ నిర్మాణ ం,మహిళా భవన నిర్మాణం చేయడంతో పాటుగా ఉప్పర పల్లిలో ఒకనూతన భవనాన్ని కూడా నిర్మిస్తానని తెలిపారు.సర్పంచ్ బిల్ల యాదగిరి,ఉపసర్పంచ్ కోడూరి శ్రీకర్,వార్డు సభ్యులు,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపాలిటీ ఎన్నికల్లో గెలుపే లక్ష్యం



**ప్రజాపక్షం/హనుమకొండ టౌన్ :** పరకాల మున్సిపాలిటీ ఎన్నికల్లో పరకాలగడ్డపై గులాబీ జెండా ఎగర వేయడమే లక్ష్యంగా ప్రతి నాయ కుడు, కార్యకర్త క్షేత్రస్థాయిలో చురుకుగా పనిచేయాలని మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు,మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి పిలుపునిచ్చారు.శనివారం హనుమకొండ లోని మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి నివాసంలో పరకాల పట్టణ బిఆర్ఎస్ పార్టీ శ్రేణులతో ఏర్పాటుచేసిన సమావే శంలో వారు కార్యకర్తలనుద్దేశించి మాట్లాడారు.బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో పట్టణ అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలు, ప్రజల సమస్యల పరిష్కా రంలో పార్టీ చేసిన సేవలను ప్రజలకు గుర్తుచేయాలని సూచించారు. అదేవి ధంగా కాంగ్రెస్ ప్రభుత్వ మోసాలను ప్రజలకు తెలియచేయాలని సూచిం చారు.ఐక్యత, క్రమశిక్షణతో ముందుకు సాగితే పరకాల లో ఘన విజయం సాధిం చడం ఖాయమని ఆయన ధీమా వ్యక్తం చేశారు.ఈ సమా వేశంలో మాజీ ఎమ్మెల్యే శంకర్ నాయకు,రాష్ట్ర నాయ కులు మేడిపల్లి శోభన్ బాబు, మాజీ ప్రజాప్రతిని ధులు,బిఆర్ఎస్ నాయకులు,కార్యకర్తలు,యూత్ నాయ కులు తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదాల్లో దేశం ప్రథమ స్థానం

**ప్రజాపక్షం/భూపాలపల్లి :**భారత దేశం అభివృద్ధి లో నాల్గవ స్థానంలో ఉన్నప్పటికీ, రోడ్డు ప్రమాదాలలో దుర దృష్టవశాత్తు మొదటి స్థానంలో నిలుస్తోందని జిల్లా రవా ణాశాఖ అధికారి మహమ్మద్ సంధాని తెలిపారు. శని వారం భూపాలపల్లి ఏరియాలో కెటికె 5 ఇంక్లైన్ లో రహ దారి భద్రతా కార్యక్రమం నిర్వహించారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ, రోడ్డు విస్తరణ పెరిగినప్ప టికీ, వాహనాల సంఖ్య గణనీయంగా పెరగడం వల్ల ప్రమాదాలు కూడా అధికమవు తున్నాయని పేర్కొన్నారు. 2024 సంవత్సరంలో దేశవ్యాప్తంగా సుమారు 4,80,000 రోడ్డు ప్రమాదాలు జరగగా, అందులో 1,70,000 మంది మృతి చెందారని, మిగిలిన వారు తీవ్రంగా గాయపడి క్షతగాత్రులుగా మారి కుటుంబాలకు, సమాజానికి భారంగా మారుతున్నారని తెలిపారు. జరిగిన మొత్తం రోడ్డు ప్రమాదాలలో సుమారు 80 శాతం మంది యువతే ఉన్నారని, వీరిలో 18 నుంచి 45 సంవత్సరాల వయస్సు కలిగి కుటుంబాలను పోషించే వారు ఎక్కువగా ఉన్నారని తెలిపారు. రోడ్డు ప్రమాదాల్లో యువత మరణిం చడం వల్ల దేశానికి ఏటా సుమారు 3.14 శాతం జిడిపి నష్టం వాటిల్లుతోందని వివరించారు. రోడ్డు ప్రమాదాలపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు గత 37 సంవత్సరా లుగా రోడ్ సేఫ్టీ వీక్ నిర్వహించినప్పటికీ ప్రమాదాలు తగ్గ కపోవడంతో, భారత ప్రభుత్వం దీనిని జాతీయ రోడ్ భద్రత మాసోత్సవంగా మార్పు చేసి, ప్రతి సంవత్సరం జనవరి నెల మొత్తం విస్తృతంగా అవగాహన కార్యక్ర మాలు నిర్వహిస్తోందన్నారు. ఈ మాసోత్సవం ద్వారా రోడ్డు ప్రమాదాలను వరకు తగ్గించడమే లక్ష్యంగా ప్రభుత్వం కృషి చేస్తోందని తెలిపారు. రోడ్డు భద్రత ప్రతి ఒక్కరి బాధ్యత అని, వాహనదా రులు ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తూ, హెల్మెట్, సీట్ బెల్ట్ వినియోగంతో పాటు మద్యం సేవించి వాహనాలు నడపకుండా జాగ్రత్తలు తీసు కోవాలని జిల్లా రవాణాశాఖ అధికారి మహమ్మద్ సంధాని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. రవాణా శాఖ ఏఎంవిఐ సుందర్ లాల్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## కొడవటూర్ సర్పంచ్ నీల కవిత మురళికి ఘన సన్మానం

**ప్రజాపక్షం/బచ్చన్నపేట:** మండలంలోని కొడవటూర్ గ్రామ సర్పంచ్‌గా నూతనంగా ఎన్నికైన నీల కవిత మురళిని శ్రీసిద్దేశ్వర స్వామి దేవస్థాన కమిటీ సభ్యులు శనివారం ఘనంగా సన్మానిం చారు. గ్రామాభివృద్ధిలో సర్పంచ్ చురుకైన పాత్ర పోషించాలని కోరుతూ ఆలయ కమిటీ చైర్మన్, సభ్యులు, అధికారులు ఆమెకు శుభాకాంక్షలు తెలిపారు. దేవస్థాన ప్రాంగణంలో జరిగిన కార్యక్ర మంలో ఆలయ మర్యాదలతో సర్పంచ్ శాలువాతో సత్కరించి తీర్థ ప్రసాదాలను అందజేశారు. ఈ సందర్భంగా గ్రామాభివృద్ధికి ఆలయ ప్రగతికి అందరం కలిసికట్టుగా కృషి చేద్దామని సర్పంచ్ పేర్కొన్నారు.ఈ సన్మాన కార్యక్రమంలో దేవస్థానం ఈవో వంశీ, ఇన్స్‌పెక్టర్ నిఖిల్, గ్రామ కార్యదర్శి రూప, ఆలయ కమిటీ చైర్మన్ మల్లారెడ్డి, అర్చకులు ఓం నమశ్శివాయ, సభ్యులు కరుణాకర్‌రెడ్డి, రామకృష్ణ, శివరాములు, రాజయ్య, వెంకటయ్య, పాల్గొన్నారు.

## సిద్దేశ్వరుడి హుండీ ఆదాయం రూ.3.96లక్షలు

**ప్రజాపక్షం/బచ్చన్నపేట:** సిద్దేశ్వరుని హుండీ ఆదాయం రూ.3.96లక్షలు వచ్చినట్లు అధికారులు తెలిపారు. మండలంలోని శ్రీసిద్దేశ్వర స్వామి దేవస్థానంలో భక్తులు సమర్పించిన కానుకలను హుండీ లెక్కింపు కార్యక్రమం పారదర్శకంగా నిర్వహించారు. ఈవో వంశీ, నల్గొండ ఇన్స్‌పెక్టర్ నిఖిల్ పర్యవేక్షణలో లెక్కింపు జరిగింది. ఈ కార్యక్రమంలో దేవాలయ చైర్మన్ మల్లారెడ్డి, ప్రధాన అర్చకులు ఓం నమశ్శివాయ, ధర్మకర్తలు కరుణాకర్‌రెడ్డి, రామ కృష్ణ, రాములు, రాజయ్య, వెంకటయ్య, సర్పంచ్ నీల కవిత, గ్రామ కార్యదర్శి రూప, తదితరులు పాల్గొన్నారు.

## గణపతి సహిత గాయత్రి మృత్యుంజయ రుద్ర హోమం

**ప్రజాపక్షం/బచ్చన్నపేట:** మండలంలోని కొన్నె గ్రామంలో శివ ముక్కోటి పౌర్ణమి పర్వదినాన్ని పురస్కరించుకుని మండలంలోని కొన్నె గ్రామంలో ఆధ్యాత్మిక శోభ సంతరించుకుంది. స్థానిక మార్కండేయ స్వామి ఆలయంలో శివ ముక్కోటి పౌర్ణమి వేడుక లను గ్రామస్థులు అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. గ్రామ సర్పంచ్ కోడూరు స్వర్ణలత శివకుమార్‌గౌడ్, సునీత గోపాల్, పద్మశాలి సంఘం నాయకులు, భక్తులు పాల్గొన్నారు.

## గ్రామాభివృద్ధిపై ప్రత్యేక దృష్టి



**ప్రజాపక్షం/ బచ్చన్నపేట:** గ్రామ ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకుని మండల కేంద్రం లోని వార్డులలో పారిశుద్ధ్యం పనులు చేపడుతున్నామని బచ్చన్న పేట సర్పంచ్ అల్వాల నర్సింగరావు అన్నారు. శనివారం 9వ వార్డు పరిధిలోని తహశిల్దార్ కార్యాలయానికి వెళ్లే ప్రధాన రహదా రిలో పేరుకుపోయిన చెత్తాచెదారాన్ని జేసీబీతో తొలగింపచేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ గ్రామంలో వార్డులన్నీ శుభ్రంగా ఉంచాలనే ఉద్దేశంతో రోడ్డుకు ఇరువైపులా పిచ్చిమొ క్కలు, చెత్తాచెదారం పెరిగిపోవడంతో ముళ్లపొదలను, వ్యర్థాలను తొలగించామన్నారు. ఆయన వెంట సిబ్బంది మురళి, అశోక్, సాంబశివ, నరసింహులు, ప్రశాంత్, పాల్గొన్నారు.

## ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన

**ప్రజాపక్షం/కమలాపూర్:**కమలాపూర్ మండల కేంద్రంలోని రైతు వేదికలో శనివారం బాలాజీ స్కిన్, హెయిర్ ఆసుపత్రి ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. గ్రామ సర్పంచ్ పబ్బు సతీష్ ముఖ్య అతిథిగా హాజరై ఉచిత వైద్య శిబిరాన్ని ప్రారంభించారు. గ్రామాల్లో ప్రజలకు ఉచితంగా డాక్టర్ ధరావత్ కళ్యాణ్ చేస్తున్న సేవ పట్ల హర్షం వ్యక్తం చేశారు. సర్పంచ్ మాట్లాడుతూ... గ్రామాల్లో వైద్యం అందక ఎంతో మంది ఇబ్బందులు పడుతున్న నేపథ్యంలో ప్రజలకు సేవ చేయాలని స్పూర్తితో కొంత మంది వైద్యులు ముందుకు రావడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ పుల్ల శ్రీనివాస్, ప్రముఖ న్యాయవాది బండి కళాధర్, వార్డు సభ్యులు జన్ను స్వప్న బిక్షపతి, ఆవునూరు తిరుపతి, మార్క అశోక్, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత వైద్య శిబిరం

**ప్రజాపక్షం/జనగామ** :జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాల సందర్భంగా శనివారం జనగామ జిల్లా రవాణా శాఖ ఆధ్వర్యంఓ రవాణా శాఖ కార్యాలయంలో లారీ, క్యాబ్, ఆటో డ్రైవర్లకు ఉచిత వైద్య శిభిరం నిర్వయించారు. హెల్త్ చెకప్, రక్త పరీక్షలు చేశారు. ఈ కార్యక్రమంలో జనగామ జిల్లా రవాణా అధికారి డిఎంహెచ్ఓ మల్లికార్జున్, జిల్లా ఆర్‌టిఎ మెంబర్ అభిగౌడ్, ఏఎం విఐలు మహేష్‌గౌడ్, శ్వేతతో పాటు వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## నిర్దేశిత గడువు లోపు సిఎంఆర్ పూర్తి

**ప్రజాపక్షం/జనగామ:**నిర్దేశిత గడువు లోపు సిఎంఒఆర్‌ను పూర్తి చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ రెవెన్యూ బెన్‌షాలోమ్ అన్నారు. శనివారం స్టేషన్‌ఘనపూర్ నియోజకవర్గ కేంద్రం ఎఎంసి గోదాంల వద్ద బియ్యం సేకరణను ప్రారంభించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ బెన్‌షాలోమ్ మాట్లాడుతూ కొనుగోలు కేంద్రాల నుండి సేకరించిన ధాన్యాన్ని వెంటనే మిల్లింగ్ చేసి ప్రభుత్వ నిర్దేశిత గడువులోపు నాణ్యమైన బియ్యాన్ని సివిల్ సప్లయ్ కార్పొరేషన్‌కు అప్పగిందచ్చలని మిల్లర్లరు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో స్టేషన్‌ఘనపూర్ ఆర్‌డిఓ వెంకన్న, తహాశీల్దార్, డిటి, ఎఎంసి ఛైర్మన్ రైస్ మిల్లర్స్ అసోసియేషన్ నాయకులు పాల్గొన్నారు.

## ఓయూ ఆర్ట్స్ కాలేజీ పిఆర్‌ఒగా డా. పరంధాములు

**ప్రజాపక్షం/దేవరుప్పుల:** ఉస్మానియా యూనివర్సిటీ ఆర్ట్స్ కాలేజ్ పబ్లిక్ రిలేషన్ ఆఫీసర్‌గా మండలంలోని కోలుకొండ గ్రామానికి చెందిన డా. పరంధాములు నియమితులయ్యారు. ఈ మేరకు ఓయూ ఆర్ట్స్ కాలేజీ ప్రిన్సిపల్ ప్రొ. కాసిం ఆయనకు నియామక ఉత్తర్వులు అందజేశారు. ఓయూ ఆర్ట్స్ కాలేజ్‌లోని సోషియాలజీ విభాగంలో డా. పరంధాములు కాంట్రాక్ట్ అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా విదులు నిర్వహిస్తున్నారు. విద్యార్థి దశ నుండి విద్యార్థి సంఘ నాయకునిగా కొనసాగిన ఆయన వివిధ పత్రికలలో జర్నలిస్టుగా పనిచేశారు.

## లిమ్కా బుక్ ఆఫ్ రికార్డు స్థానం సాధించిన బొజ్జం సాంకేత్ కుమార్



**ప్రజాపక్షం/లింగాలఘణపురం:**జనగామ జిల్లా లింగాలఘణపురం (మండలం) నెల్లుట్ల గ్రామానికి చెందిన బొజ్జం కుమార్, కుమారుడు, లెఫ్టినెంట్ సాకేత్ కుమార్, అసోసియేట్ ఎన్సీసీ అధికారి (ఏఎన్ఓ) జాతీయ స్థాయి తైక్వాండో ఈవెంట్‌లో విశేష ప్రతిభ కనబరిచి లిమ్కా బుక్ ఆఫ్ రికార్డ్స్‌లో స్థానం సాధించారు. 10 రాష్ట్రాల నుంచి 927 మంది పాల్గొన్న ఈ ప్రతిష్ఠాత్మక కార్యక్రమంలో, ఆయన భాగస్వామ్యంతో 8,55,460 రౌండ్‌హౌస్ కిక్స్ పూర్తి చేయడం ద్వారా ఈ ఘనత సాధించారు. ఈ విజయానికి గుర్తింపుగా నేడు నర్సింగ రామకృష్ణ , లెఫ్టినెంట్ బొజ్జం సాకేత్ కుమార్‌ను ప్రశంసించి, భవిష్యత్తులో మరిన్ని ఉన్నత విజయాలు సాధించి సమాజానికి ఆదర్శంగా నిలవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ దామెర కావ్య ప్రభాకర్, గ్రామ శాఖ అధ్యక్షులు బత్తిని అశోక్ కుమార్ గౌడ్, వార్డు సభ్యులు బొజ్జం సునీత ప్రభాకర్, కొత్త కొత్తకొండ గంగాధర్, గొరిగి రాజు, బొజ్జం లక్ష్మణ్, గొంగళ్ళ వెంకటయ్య ఉన్నారు.

# ప్రజల్లో సామాజిక చైతన్యం రావాలి

### ఏటూరునాగారం సర్పంచ్ శ్రీలత



**ప్రజాపక్షం/మంగపేట/ఏటూరునాగారం:**ప్రజలకు సమాజం పట్ల ప్రభుత్వ పథకాలు చట్టాల పట్ల పూర్తి అవగాహన ఉన్నప్పుడే గ్రామాభివృద్ధి వేగంగా జరుగుతుంది అని ఏటూరునాగారం గ్రామ సర్పంచ్ కాకులమర్రి శ్రీలత పేర్కొన్నారు. శనివారం ఏటూరునాగారం ఎంపీడీవో కార్యాలయ ఆవరణలో నిర్వహించిన అవగాహన సదస్సులో ములుగు జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కాకులమర్రి లక్ష్మణ్ బాబు తో కలిసి ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా సర్పంచ్ శ్రీలత మాట్లాడుతూ, మీడియా కృషి అభినందనీయం దశాబ్దాలుగా నిష్పాక్షిక వార్తలతో ప్రజలను చైతన్యపరుస్తున్న పత్రికలు ఇప్పుడు నేరుగా ప్రజల వద్దకు వచ్చి ఇలాంటి అవగాహన సదస్సులు నిర్వహించడం చాలా సంతోషకరమని అన్నారు. విద్యార్థులు ఇలాంటి సదస్సులను ఉపయోగించుకుని భవిష్యత్తుపై ఒక స్పష్టమైన అవగాహన పెంచుకోవాలని ఆమె సూచించారు. గ్రామస్తుల కోసం ఎంపీడీవో కార్యాలయం ప్రజలందరికీ అందుబాటులో ఉండే ప్రదేశమని ఇక్కడ ఇలాంటి సదస్సు పెట్టడం వల్ల సామాన్యులకు సైతం ఎంతో మేలు జరుగుతుందని అభిప్రాయపడ్డారు. సదస్సుకు వచ్చిన వారికి ఎటువంటి అసౌకర్యం కలగకుండా గ్రామ పంచాయతీ తరపున అన్ని ఏర్పాట్లను దగ్గరుండి పర్యవేక్షించామని భవిష్యత్తులో కూడా ఇలాంటి మంచి కార్యక్రమాలకు తమ పూర్తి మద్దతు ఉంటుందని ఆమె హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ శ్రీలత తో పాటు జిల్లా పార్టీ అధ్యక్షులు లక్ష్మణ్ బాబు, ప్రజా ప్రతినిధులు వార్డు మెంబర్స్ ఇతర నాయకులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## డ్రగ్స్ రహిత సమాజమే లక్ష్యం:డిఎస్‌పి



**ప్రజాపక్షం/మహాదేవపూర్;**డ్రగ్స్ రహిత సమాజమే ల క్ష్యంగా క్రీడల నిర్వహిస్తున్నామని కాటారం డిఎస్పీ సూర్యనారాయణ అన్నారు.శనివారం మండల కేంద్రంలోని కళాశాల మైదానంలో మహాదేవపూర్ పోలీసు శా ఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న మహాదేవపూర్ ప్రీమియ ర్ లీగ్ క్రికెట్ పోటీలను జిల్లా గ్రందాలయ చైర్మెన్ కోట రాజబాబు,సర్పంచ్ హాసీనా బానో అక్బర్ ఖాన్ తో క లిసి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువత డ్రగ్స్‌కు అలవాటు పడి జీవితాలను నా శనం చేసుకుంటున్నారని యువతలో మార్పు తేవాలనే లక్ష్యంగా క్రికెట్ పోటీలు నిర్వహిస్తున్నామని అన్నా రు.క్రీడలతో శారీరక దృఢత్వంతో పాటు మానసికుల్లాసాన్నిస్తాయని అన్నారు.ఒత్తిడిని తగ్గించి ఆత్మ విశ్వాసాన్ని పెంచడం తోపాటు స్నేహ భావాన్ని పెంపొందిస్తాయని అన్నారు.యువత విద్యతో పాటు క్రీడల్లో రాణించి దేశానికి తల్లిదండ్రులకు పేరు తెవడానికి అవకాశాలు ఉంటాయని అన్నారు.చిన్నతనం నుండే క్రీడపల పట్ల ఆసక్తి పెంచుకోవాలని అన్నారు.గెలుపోటములను పట్టించుకోకుండా ప్రతి ఒక్కరూ క్రీడా స్ఫూర్తిని చాటి క్రీడలను విజయవంతం చేయాలని అన్నారు.ఈ కార్యక్రమంలో సిఐ వెంకటేశ్వర్లు,ఎస్సై పవన్ కుమార్,శశాంక్ పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# భావితరాలకు ఉపయోగపడేలా అభివృద్ధి

**ప్రజాపక్షం/భూపాలపల్లి:**భూపాలపల్లి పట్టణంలో భావితరాలకు ఉపయోగపడే అనేక అభివృద్ధి పనులను చేసి చూపించామని భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటర మణారెడ్డి అన్నారు. భూపాలపల్లి మున్సిపాలిటీ పరిధిలోని 17వ వార్డు సుభాష్ కాలనీలో పట్టణ అధ్యక్షుడు కటకం జనార్ధన్ అధ్యక్ష తన నిర్వహించిన బస్తీ బాట కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణా రెడ్డి, వరంగల్ జిల్లా జడ్పీ మాజీ ఛైర్పర్సన్ భూపాలపల్లి జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షురాలు గండ్ర జ్యోతి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్రాన్ని సాధించుకున్న తర్వాత కేసిఆర్ సమగ్ర అభివృద్ధి చెందాలంటే పల్లెలు పట్టణా లకు సమాంత రంగా అభివృద్ధి చెందినప్పుడే అది నిజమైనటువంటి అభివృద్ధి అని ఆకాంక్షించిన ముఖ్యమంత్రి కేసీఆర్ అనేక అభివృద్ధి పనులను చేపట్టడం జరిగిందన్నారు. నేను మొదటి సారి ఎమ్మెల్యే అయినప్పుడు ఇక్కడ ప్రధాన సమస్య మంచినీటి సమస్య ఉండేది గోదావరి జలా లను ప్రతి ఇంటికి తెచ్చిన ఘనత బిఆర్ఎస్ ప్రభుత్వానిదని తెలిపారు. భూపాలపల్లికి బస్ డిపో, ప్రభుత్వ డిగ్రీ, జూనియర్, ఐటిఐ, మెడికల్ కాలేజీలు,రామాలయంను అభివృద్ధి చేసి చూపిన ఘనత మాదన్నారు. ఇక్కడ పనిచేస్తున్న సింగరేణి కార్మికులు అందరికీ క్వార్టర్స్ కట్టించడం సింగరేణి సంస్థకు మరి సాధ్యం కాదని, సుభాష్ కాలనీలో ఇక్కడ సింగరేణి లేఔట్ చేసి ఎవరికైతే ఇల్లు లేదో వాళ్లందరికీ కూడా ప్లాట్ ఇచ్చిందని, వాటిని గుర్తించి ముఖ్యంత్రిగారితో మాట్లాడి జి.వో 76 తీసుకొచ్చి, కృష్ణా కాలనీ, సుభాష్ కాలనీ ప్రజలకు వాళ్ళ ఇంటికి రిజిస్ట్రేషన్ చేయించి పట్టాలను ఇవ్వడం జరిగిందని, చెత్త చెదారంతో మాసంపు కుళ్ళుతో దుర్వాసన వెదజల్లుతున్న ఈ ప్రాంతాన్ని నేడు ఒక్క మంచి క్రీడా ప్రాంగణంగా రూపొందించడం జరిగిందని తెలిపారు.ఇక్కడ ఇండోర్ స్టేడియం, స్విమ్మింగ్ పూల్ ఏర్పాటు చేసిన ఘనత బిఆర్ఎస్ దని,నాలుగు సంవత్సరాలుగా వారంతపు సంత నిర్వహిస్తున్నారని, రేపు జరగబోయే ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థులను గెలిపించి కాంగ్రెస్ పార్టీకి బుద్ధి చెప్పాలని ఈ సందర్భంగా కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ చైర్పర్సన్ సెగ్గం వెంకటరాణి సిద్దు, మాజీ వైస్ చైర్మన్ గండ్ర హరీష్ రెడ్డి, 17వ మాజీ కౌన్సిలర్ ముంజపల్లి మురళి, బేతోజ్ వజ్రమని బిబి చారి, లట్ట రాజబాబు స్థానిక నాయకులు పాల్గొన్నారు.

## కలెక్టర్, అదనపు కలెక్టర్‌ను కలిసిన మాజీ ఎమ్మెల్యే కొమ్మూరి



**ప్రజాపక్షం/జనగామ** :మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ జనగామ నియోజకవర్గ ఇంచార్జీ కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి శనివారం జనగామ జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాష షేక్, అదనపు కలెక్టర్ పింకేష్‌కుమార్‌ను మర్యాధపూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా అభివృద్ధి, ప్రజా ప్రయోజన కార్యక్రమాలు పాలనలో ప్రజాస్వామ్య విలువల అమలు వంటి అంశాలపై స్నేహపూర్వకంగా చర్చించారు. కొమ్మూరితో పాటు జనగామ మార్కెట్ కమిటి ఛైర్మన్ శివరాజ్ యాదవ్, మాజీ ఛైర్మన్ కాయితాపురం మహేందర్‌రెడ్డి, జనగామ బ్లాక్ కాంగ్రెస్ అద్యక్షులు బాలరాజు, కాంగ్రెస్ నాయకులు చెంచారపు కరుణాకర్‌రెడ్డి, రఘు తదితరులు పాల్గొన్నారు.

## రేగులగూడెంలో విద్యార్థులకు టిఫిన్ బాక్సులు పంపిణీ

**ప్రజాపక్షం/మంగపేట:**ములుగు జిల్లా మంగపేట మండలం రేగులగూడెం ఆదివాసి గిరిజనుల గ్రామంలో విద్యార్థులకు దానధర్మ ట్రస్ట్ ఫౌండర్ గంట రాధా టిఫిన్ బాక్సులు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా విద్యార్థుల చదువుకు అవసరమైన మౌలిక సదుపాయాలు అందించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిదని ఆమె పేర్కొన్నారు. గ్రామీణ ఆదివాసి ప్రాంతాల విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించి భవిష్యత్తులో కూడా విద్యా సహాయక కార్యక్రమాలు కొనసాగిస్తామని తెలిపారు. స్థానికులు తల్లిదండ్రులు ఈ కార్యక్రమాన్ని అభినందిస్తూ దానధర్మ ట్రస్ట్ సేవలు రాష్టంలో మరింత విస్తరించాలని ఆకాంక్షించారు.

## అంగన్‌వాడీ కేంద్రాలను సందర్శించిన సర్పంచ్,పాలకవర్గం

**ప్రజాపక్షం/టేకుమట్ల** :వెలిశాల గ్రామంలో అంగన్వాడీ సెంటర్లను,పాఠశాలలను,గ్రామంలో ఉన్న డ్రైనేజీలను శనివారం గ్రామ సర్పంచ్ బొడ్డు తిరుపతి,ఉపసర్పంచ్ యండి అఫ్జల్ కలిసి సందర్శించారు.ఈ సందర్భంగా అంగన్‌వాడీ లో సమస్యలు,పాఠశాలలో ఉన్న సమస్యలు,గ్రామ డ్రైనేజీలను పరిశీలించి అంగన్‌వాడీ లో సరుకులను చిన్న పిల్లలకు,గర్భిణీలకు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు జంగపెల్లి సారయ్య,గంధం కిష్టయ్య,జంగపెల్లి తిరుమల,పోతుగంటి శారద,బోయిని శ్రీజ,శేర్ల శంకర్ ,గ్రామస్తులు,యువకులు తదితరులు పాల్గోన్నారు.

## ఆర్థిక సహాయం అందజేత

**ప్రజాపక్షం/టేకుమట్ల** : రాఘవరెడ్డిపేట గ్రామానికి చెందిన ఆలకుంట రాజు తన ద్విచక్ర వావనంపై వ్యక్తిగత పనుల నిమిత్తం రాఘవరెడ్డిపేట నుండి ్థండి వెళుతుండగా హనుమాన్ దేవాలయం వద్ద ఎదురుగా వస్తున్న ఇసుక ట్రాక్టర్ శుక్రవారం రాత్రి డీకొట్టడంతో రోడ్డు ప్రమాదానికి గురైనా విషయం తెలుసుకున్న రాఘవరెడ్డిపేట సర్పంచ్ వంగ మమత శ్రీధర్ ఎన్ఎస్ఆర్ హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్న రాజు వద్దకు వెళ్లి ప్రమాదానికి గల కారణాలు అడిగి తెలుసుకొని మనోధైర్యం కల్పించి పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపి 5వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో దేవాలయ అభివృద్ధి కమీటి చైర్మన్ వంగ ప్రభాకర్‌గౌడ్,పసరగొండ లక్ష్మ న్,కల్గూరి సుదర్శన్,కొండ్ర రమేష్,పాల్గొన్నారు.

## క్రీడలు క్రమశిక్షణ ఐక్యతను పెంపొందిస్తాయి



**ప్రజాపక్షం/మహాదేవపూర్;**క్రీడలు యువతలో క్రమశిక్షణ, ఐక్యత,నాయకత్వ లక్షణాలను పెంపొందిస్తాయని జిల్లా గ్రం థాలయ చైర్మెన్ కోట రాజబాబు అన్నారు.శనివారం మండలకేంద్రంలోని కళాశాల మైదానంలో పోలీసు శాఖా వారి ఆధ్వర్యంలో నిర్వహించే మహాదేవపూర్ ప్రీమియర్ లీగ్ క్రికెట్ టోర్నమెంట్‌లో ముఖ్య అతిధిగా పాల్గొని సర్పంచ్ హాసీనా బానో అక్బర్ ఖాన్ తో కలిసి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడలు మానసిక ఉల్లాసంతో పాటు శారీరక దృఢత్వాన్ని ఇస్తాయని,దీంతోపాటు క్రమశిక్షణ,స్ఫూర్తిని అలవరుస్తాయని అన్నారు.గ్రామీణ ప్రాంతాల్లో ఇలాంటి క్రీడా పోటీలు నిర్వహించడం అభినందనీయమని అన్నారు.క్రీడాకారులు క్రీడా స్ఫూర్తితో పాల్గొని విజయవంతం చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ శ్రీజ,తాజా మాజీ పిఏసిఎస్ చైర్మెన్ చల్ల తిరుపతి రెడ్డి,కాటారం డిఎస్పీ సూర్యనారాయణ,సిఐ వెంకటేశ్వర్లు,ఎస్సైలు పవన్ కుమార్,శశాంక్‌నాయకులు,క్రీడాకారులు పాల్గొన్నారు.

## డిసిసి కమిటీ కోసం ధరఖాస్తుల స్వీకరణ

**ప్రజాపక్షం/జనగామ** :కాంగ్రెస్ పార్టీని సంస్థాగతంగా బలోపేతం చేయాలనే లక్ష్యంతో డిసిసి కమిటిలో చోటు కోసం ఆశావాహులు ధరకాస్తుల స్వీకరణ ఆదివారం జరగనుందని జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు ధన్వంతి తెలిపారు. శనివారం అమె ఒక ప్రకటన చేస్తూ జనగామలోని ఎస్ఎంఆర్ గార్డెన్‌లో టిపిసిసి అబ్జర్వర్ల సమక్షంలో ధరఖాస్తుల స్వీకరణ ఉంటుందన్నారు. క్రమ శిక్షణతో పనిచేసే వారు ముందుకు రావాలని ధరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

# రైతులకు యూరియా సరఫరా కార్డుల పంపిణీ

### గజ్వేల్ ఏడిఏ బాబు నాయక్

**ప్రజాపక్షం/గజ్వేల్:** రైతులకు ఇబ్బంది కలగకుండా యూరియా సరఫరా కార్డులు పంపిణీ చేస్తున్నట్లు గజ్వేల్ ఏడిఏ బాబు నాయక్ పేర్కొన్నారు. శనివారం మండలంలోని ఆయా గ్రామాలలో యూరియా సరఫరా కార్డుల పంపిణి చేయగా, పిడిచేడ్, బయ్యారం గ్రామాలలో ఏడిఏ బాబునాయక్, వ్యవసాయ అధికారి నాగరాజు యూరియా కార్డులు రైతులకు అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, పంట సాగు చేసిన రైతులకు ఇబ్బంది కలగవద్దనే లక్ష్యంతో పంపిణీ కార్డులు అందుబాటులోకి తెచ్చినట్లు స్పష్టం చేశారు. యూరియా కావలసిన రైతులు వారి ఒరిజినల్ పట్టాదారు పాసు పుస్తకం మరియు ఆధార్ కార్డు తీసుకొని సంబంధిత వ్యవసాయ విస్తరణ అధికారిని కలవాలని సూచించారు. ఈ క్రమంలో వారు సాగు చేసిన పంటల వివరాలు నమోదు చేసుకొని అవసరమైన యూరియా బస్తాలు సరఫరా కార్డులో నమోదు చేస్తారని తెలిపారు. ఈ యూరియా సరఫరా కార్డుతో పాటు ఒరిజినల్ పట్టాదారు పాసుపుస్తకం, ఆధార్ కార్డు తీసుకొని ఫర్టిలైజర్ షాప్ వద్దకు వెళితే వారు యూరియా ఇవ్వడం జరుగుతుందని చెప్పారు. రైతు ఆధార్ నెంబర్ ఈపాస్ మిషన్లో ఎంటర్ చేస్తే అక్టోబర్ నుండి డిసెంబర్ నెల వరకు రైతు తీసుకొన్న యూరియా బస్తాల సంఖ్య చూపిస్తుందని, అది కార్డులో నమోదు చేసి మిగతా బస్తాలు విడతల వారిగా ఇవ్వనున్నట్లు పేర్కొన్నారు. రైతులు యూరియా సరఫరా కార్డులు తీసుకోవాలని,



రైతులకు ఎలాంటి ఇబ్బంది కలవద్దనే ఈ పద్ధతి అమలు చేస్తున్నట్లు చెప్పారు. అలాగే మొక్కజొన్న, పొద్దుతిరుగుడు సాగు చేసిన రైతులు ముందుగా ఈ కార్డులు తీసుకోవాలని, వరి పంట ఇంకా నారు దశ లోనే ఉన్నందున రైతులు ఆందోళన చెందకుండా తర్వాత తీసుకోవచ్చని వివరించారు.

## గ్రామాల అభివృద్ధిలో సర్పంచ్‌లదే కీలక పాత్ర

**ప్రజాపక్షం/గజ్వేల్:** గ్రామాలే దేశానికి పట్టుకొమ్మలని, అలాంటి గ్రామాభివృద్ధిలో సర్పంచ్‌లు కీలక పాత్ర వహించాలని జిల్లా బాలల సంక్షేమ సమితి చైర్మన్, జాతీయ యూత్ అవార్డు గ్రహీత డాక్టర్ దేశబోయిని నర్సింహులు సూచించారు. ముఖ్యంగా రేపటి భవిష్యత్తు అయిన బాలల హక్కులు పరిరక్షించేందుకు గ్రామ బాలల రక్షణ కమిటీ చైర్మన్‌గా బాలల హక్కుల పరిరక్షణ, బాల్య వివాహాల నివారణ, బాల కార్మిక నిర్మూలన, అందరికీ విద్య వంటి రంగాలలో గ్రామ అభివృద్ధి కార్యక్రమాలతో ముందుకు సాగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో నాయకులు యర్ర మోహన్ రెడ్డి, కొండల్ రెడ్డి, మొగిలి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా గురుపాదుకా పూజ మహుత్సవం

**ప్రజాపక్షం/రేగోడ్ :** మండల కేంద్రంలోని ఆర్ ఇటిక్యాల గ్రామంలో ఏర్పాటు చేసిన శ్రీ శ్రీమమడుగు శివరామ ధీక్షితుల అచల గురు సాంప్రదాయకులు అచల పరిపూర్ణులు నిర్గుణానంద నాగభూషణ పాద పూజ మహోత్సవం శనివారం మయ బ్రహ్మ శిరాములు దేశి కేంద్రుల దంపతులచే వారి స్వగృహములో ఘనంగా నిర్వహించారు తెల్లవారుజామున 5నుండి మేలుకొలుపులు 6 గంటల గురు గీతా పారాయణం 11గంటలకు అచల జెండా ఆవిష్కరణ చేశారు అఖండ గురు పాదుకాపూజ తదనంతరం తీర్థ ప్రసాదం అన్నదాన ప్రసాదం చేశారు సాయంత్రం అచల పరిపూర్ణులకు సన్మానం వేదాంత మహాసభ అచల పరిపూర్ణులు కాశీనాథ్ ఆర్యుల అధ్వర్యంలో ఘనంగా న్విహించారు పెద్దలు కిషన్ అచల ఆర్యులు శ్రీశైలం నరసింహ గౌడ్ నారాయణ అచల భక్తులు అధికా సంఖ్యలో పాల్గొన్నారు.

# ఆపన్న హస్తం కోసం ఆ కుటుంబం ఎదురుచూపు

### పట్టించుకోని రామాయంపేట వైశ్య సంఘం

**ప్రజాపక్షం/రామాయంపేట:** ఒకప్పుడు పదిమందికి అన్నంపెట్టిన ఆ చేతులు ఇప్పుడు ఒక ముద్ద కోసం ఆశగా చూస్తున్నారు. బుక్కెడు బువ్వలేక గత కొద్ది రోజులుగా పస్తులు ఉంటున్నామని చెబుతున్న వారి మాటలు వర్ణనాతీతం. సమాజానికి అండగా నిలిచే ఒక వైశ్య కుటుంబం నేడు ఉండడానికి ఇళ్లులేక...తినడానికి తిండిలేక రామాయంపేట పట్టణంలోని శిథిలావస్థలో ఉన్న పాత పోలీస్‌స్టేషన్‌లో కాలం వెల్లదీస్తున్నారు. ఆకలి వేస్తుంది సారూ అన్నం పెట్టండి అని వారు వేడుకుంటున్న తీరు చూపరులను కన్నీళ్లు పెట్టిస్తుంది. ప్రజాపక్షం విలేఖరి ఆ కుటుంబాన్ని కదిలించగా మాది రామాయంపేట పట్టణం మేము వైశ్యులం...తోట బాలయ్య గారి సతీమణిని అంటూ ఆమె చెబుతుంది. తన కుమారుడితో కలిసి ఇక్కడ గత 15 రోజులుగా ఎముకలు కొరికే చలిలో భయం మధ్య ఆకలితో అలటిస్తున్నా ఎవరూ సహాయం చేయడంలేదని ఆవేదన వెలిబుచ్చింది. సాదారణంగా వైశ్యులు అన్నదాతలుగా పేరున్నప్పటికి ఇటువంటి వారిని ఆదుకోవడంలో రామాయంపేట వైశ్య సంఘం నాయకులు ఎందుకు పట్టించుకోవడం లేదు తెలియదు. ఇప్పటికైనా అధికార యంత్రాంగం, ప్రజాప్రతినిదులు స్పందించి వారికి చూయుతనందించాల్సిన అవసరం ఉంది.

## మత్తు పదార్థాలు విక్రయిస్తే చర్యలు తప్పవు

### ఎస్ఐ శంకర్

**ప్రజాపక్షం/అల్లాదుర్గం:** అల్లాదుర్గం మండలం ఐబి చౌరస్తా వద్ద కిరణ్ షాపులు కళ్ళు దుకాణలు యాంటీనార్కోటిక్ డాగ్ స్క్వాడ్ తో విస్తృత తనిఖీలు నిర్వహించారు. మెదక్ జిల్లా ఎస్పీ డివి శ్రీనివాస రావు ఆదేశానుసారం శనివారం డాగ్స్ స్క్వాడ్ తో తనిఖీలు నిర్వహించినట్లు తెలిపారు. గంజాయి మత్తు పదార్థాలు నిషేధిత పదార్థాలు వంటివి అమ్మినట్లు ఆధారాలు లభిస్తే చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఆయన వెంట డాగ్ స్క్వాడ్ సిబ్బంది పోలీసులు ఉన్నారు.

# యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి

**ప్రజాపక్షం/టేక్మాల్ :** మెదక్ జిల్లాలో ప్రజా భద్రతను పటిష్టం చేయడంతో పాటు యువతను మత్తు పదార్థాల బారిన పడకుండా కాపాడేందుకు పోలీసులు కఠిన చర్యలు చేపట్టారు. జిల్లా ఎస్పీ డి.వి.శ్రీనివాస్ రావ్ ఐపీఎస్ ఆదేశాల మేరకు టేరకు మండలం లో శనివారం ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. డాగ్ స్క్వాడ్ అధికారులతో కలిసి మండల్ ఎస్ఐ అరవింద్ కుమార్ మరియు పోలీస్ సిబ్బంది బస్టాండ్ చౌరస్తా పరిధిలోని కిరాణా దుకాణాలు, కల్లు దుకాణాలను విస్తృతంగా తనిఖీ చేశారు. ఈ తనిఖీలలో గంజాయి, నిషేధిత డ్రగ్స్, మత్తు పదార్థాలు, నకిలీ మందుల విక్రయం జరుగుతుందా అనే అంశాలపై ప్రత్యేకంగా దృష్టి సారించారు. తనిఖీల సందర్భంగా నిబంధనలు ఉల్లంఘించిన వారిపై చట్టపరమైన చర్యలు తప్పవని అధికారులు హెచ్చరించారు. అలాగే మత్తు పదార్థాల వినియోగం వల్ల కలిగే దుష్పరిణామాలు, చట్టపరమైన శిక్షలపై దుకాణ యజమానులు, ప్రజలకు అవగాహన కల్పించారు.



భవిష్యత్తులో ఎలాంటి ఉల్లంఘనలు గుర్తించినా వెంటనే కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకుంటామని పోలీసులు స్పష్టం చేశారు. మత్తు పదార్థాల ప్రభావం నుంచి రక్షించడమే కాకుండా, సమాజంలో చట్టాన్ని గౌరవించాలనే సందేశం బలంగా వెళ్లిందని పోలీసులు తెలిపారు. పోలీసుల చర్యలకు స్థానిక ప్రజలు, వ్యాపారులు మద్దతు తెలుపుతూ, నిబంధనలను కచ్చితంగా పాటిస్తామని హామీ ఇచ్చారు. మెదక్ జిల్లా పోలీస్ శాఖ నిషేధిత డ్రగ్స్ నియంత్రణలో కఠినంగా ముందుకు సాగుతున్నదని ఈ తనిఖీలు స్పష్టం చేస్తున్నాయి.

## ఉత్తమ పోలీసు అధికారి పోచగౌడ్‌ను సన్మానించిన

### కాంగ్రెస్ నేతలు

**ప్రజాపక్షం/గజ్వేల్:** వర్గల్ మండలం గౌరారం పోలీస్ స్టేషన్లో ఏఎస్ఐగా విధులు నిర్వహిస్తున్న పోచగౌడ్ చక్కటి సేవలు అందించినదూకు గాను తెలంగాణ పోలీసు విభాగం తరపున ఉత్తమ సేవా పథకం అవార్డు దక్కింది. ఈ మేరకు ఆయన రాష్ట్ర హోంశాఖ చీఫ్ సెక్రటరీ సివి ఆనంద్ నుండి అవార్డు అందుకున్నారు. ఈ క్రమంలో శనివారం గౌరారం కాంగ్రెస్ నేత తాళ్ళ భాను గౌడ్ ఆధ్వర్యంలో నేతలు పోచగౌడ్ ను ఘనంగా సత్కరించారు. అయితే భవిష్యత్తులో మరిన్ని అవార్డులు అందుకోవాలని ఈ సందర్భంగా వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ శ్రీకాంత్, నేతలు కరుణాకర్ గౌడ్, బోర్క నర్సింలు, నర్సింలు గౌడ్, ప్రవీణ్, మల్లేష్, నాగేష్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## మహిళల సంక్షేమమే లక్ష్యంగా కృషి

### సర్పంచ్ వెంకట్ గౌడ్ (గజినీ)

**ప్రజాపక్షం/కొల్చారం :** మహిళల సంక్షేమ మే లక్ష్యంగా గ్రామభివృద్ధికి కృషి చేస్తానని సర్పంచ్ నాయిని వెంకట్ గౌడ్ (గజినీ) అన్నారు. శనివారం అప్పాజీ పల్లి గ్రామ పంచాయతీ కార్యాలయం లో సర్పంచ్ ను మహిళా సంఘాల గ్రూప్ సభ్యులు, అంగన్వాడీ టీచర్‌లు ఆశావర్కర్ లు శాలువాలతో ఘనంగా సన్మానించారు.అనంతరం మహిళలకు ఇందిరమ్మ చీరలు పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి ఫణింద్ర, ఫీల్డ్ అసిస్టెంట్ సత్యనారాయణ, ఉప సర్పంచ్ నర్సింలు, వార్డ్ సభ్యులు కాదూరి సుశీల, సిఏ అశోక్ తదితరులు ఉన్నారు.

## సిసి కెమెరాల అందజేసిన గొల్ల, కురుమ సంఘం సభ్యులు

**ప్రజాపక్షం/నిజాంపేట్:** గ్రామానికి గొల్ల కురుమ సంఘం సభ్యులు సీసీ కెమెరా ను అందజేశారు. నిజాంపేట మండలం నస్కల్ గ్రామానికి చెందిన గొల్ల కురుమ సంఘ సభ్యులు నూతన గ్రామ సర్పంచ్ నాతి అంజమ్మ లక్ష్మా గౌడ్ కు సీసీ కెమెరా ను అందజేశారు. ఒక్కో సీసీ కెమెరా వంద మంది పోలీసులతో సమానమని పేర్కొన్నారు. గ్రామంలో ఇలాంటి దొంగతనాలు, గొడవలు జరిగిన సిసి కెమెరా ఆధారంగా పసిగట్టవచ్చన్నారు. మిగతా సంఘాలు కూడా ముందుకు వచ్చి గ్రామానికి సమస్యలు లేకుండా సహాయ పడవలసిందిగా కోరారు. గొల్ల కురుమ సభ్యులు, ఉప సర్పంచ్, దేవరాజు, వార్డు సభ్యులు, రహీం, శణమాద్, పాల్గొన్నారు.

# ఇందిరమ్మ చీరలు పంపిణీ

**ప్రజాపక్షం/కౌడిపల్లి:** మండల కేంద్రమైన కౌడిపల్లి మండల మహిళా సమైక్య భవనంలో శనివారం ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమం సర్పంచ్ చంద్రం కృష్ణ గౌడ్ ఉపసర్పంచ్ శ్వేత మల్లికార్జున్ గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. గ్రామ సంఘం అధ్యక్షురాలు పూర్ణిమ, రాధిక ఆధ్వర్యంలో మహిళా సంఘాల మహిళలకు చీరలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ కృష్ణ గౌడ్ మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వం మహిళలకు పెద్దపీట వేస్తుందన్నారు. మహిళా సాధికారత కోసం సంఘాల



ద్వారా పావుల వడ్డీ రుణాలను అందించడం జరుగుతుందన్నారు. సంఘాల మహిళలు పావలా వడ్డీ రుణాలను సమైక్య సంఘం ద్వారా అందే ప్రయోజనాలను వినియోగించుకొని ఆర్థికంగా అభివృద్ధి చెందాలన్నారు.

## రేగోడ్ లో సావిత్రిబాయి పూలే జయంతి

**ప్రజాపక్షం/రేగోడ్ :** మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాలలో సావిత్రిబాయి పూలే జయంతి ఘనంగా జరుపుకున్నారు సందర్భంగా ఈ సందర్భంగా స్థానిక నూతన సర్పంచ్ సుల్తాన్ పర్వీన్ చోటుమియా ఉప్పర్ సర్పంచ్ ధనలక్ష్మ మల్లికార్జున్ లకు శాలువాతో సత్కరించారు ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సుశీల చంద్రశేఖర్ నరేష్ తదితర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

**పాపన్నపేట:** అక్షరాన్ని ఆయుధంగా మలిచిన దేశ ప్రథమ ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే నేటి తరానికి స్ఫూర్తిదాయకమని అఖిల భారత విద్యార్థి సమైక్య జిల్లా ఉపాధ్యక్షులు పాపయ్య అన్నారు. శనివారం మండల కేంద్రమైన పాపన్నపేటలో ని నేతాజీ చౌరస్తాలో సావిత్రిబాయి పూలే 195వ జయంతి సందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఏఐఎస్ఎఫ్ మండల నాయకులు పాల్గొన్నారు.

**కొల్చారం:** మహిళా విద్యాభివృద్ధికి కృషి చేసిన మహా నాయకురాలు భారతదేశ తొలి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే అని మండల విద్యాధికారి ఉమారాణి స్పష్టం చేశారు. మండల విద్యాధికారి శ్రీమతి ఉమారాణి పాల్గొని మాట్లాడారు. విద్య ద్వారా మాజంలో సమానత్వం, చైతన్యం సాధ్యమవుతుందని పేర్కొంటూ, సావిత్రిబాయి పూలే అడుగుజాడల్లో నడుస్తూ జ్ఞానజ్యోతులను వెలిగిస్తున్న మహిళా ఉపాధ్యాయులందరికీ మహిళా ఉపాధ్యాయుల దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.గ్రామ సర్పంచ్, సాదుల స్వ ప్న ఊశయ్య, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, మం డల వనరుల కేంద్రం సిబ్బంది, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

**నిజాంపేట్ :** మండలం కేంద్రం లోని నస్కల్ ప్రాథమిక పాఠశాలలో మహాత్మ సావిత్రిబాయి పూలే జన్మదినాన్ని పురస్కరించుకొని ఆమె చిత్రపటానికి పూలమాలలు వేశారు. ఈ సందర్భంగా స్కూల్ ఉపాధ్యా యులు మాట్లాడుతూ ఆమె యొక్క గొప్పతనాన్ని సమాజానికి ఆమె చేసిన కృషిని విద్యార్థులకు వివరించడం జరిగింది. ఈ సందర్భంగా పలువురు విద్యార్థులు సావిత్రిబాయి పూలే గొప్పదనాన్ని పొగుడుతో ఉపదేశించారు. ఈ సందర్భంగా పాఠశాలను మహిళా ఉపాధ్యాయులను ఘనంగా సత్కరించడం జరిగింది.

# కళ్ళకల్ గ్రామంలో యూత్ కాంగ్రెస్ కమిటీ ఏర్పాటు

**ప్రజాపక్షం/మనోహరాబాద్:** మనోహరాబాద్ మండలంలోని మేజర్ గ్రామపంచాయతీ కళ్ళకల్ గ్రామంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుల ఆధ్వర్యంలో నూతన యూత్ కాంగ్రెస్ కమిటీ ఏర్పాటు చేసినట్లు గ్రామ అధ్యక్షులు జున్నోజి రంగాచారి తెలిపారు. ఇందులో భాగంగా శనివారం కళ్ళకల్ గ్రామంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు మద్దూరి నాగరాజ్ గౌడ్, ఉప సర్పంచ్ వీరబోయిన ప్రవీణ్ కుమార్ ముదిరాజ్,కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులు జున్నోజి రంగాచారి, సీనియర్ నాయకుల ఆధ్వర్యంలో ముఖ్య సమావేశం ఏర్పాటు చేసి నాయకులు, కార్యకర్తల ఆమోదం మేరకు యూత్ కాంగ్రెస్ అధ్యక్షులుగా దండు బాలరాజు ముదిరాజ్, ఉపాధ్యక్షులుగా అజ్జు ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. పార్టీ మాపై పెట్టుకున్న నమ్మకాన్ని కాపాడుతూ కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి కొరకు అహర్నిశలు కృషి చేస్తూ ప్రజలకు అందుబాటులో ఉంటామని వారు తెలిపారు.కనిగిరి కృష్ణ, అమరేందర్, పసుల రమేష్, మల్లేష్ యాదవ్, నాగరాజు యాదవ్, కొత్త కాపు వెంకటేష్, నరేందర్ రెడ్డి, వీరబోయిన శివకృష్ణ ముదిరాజ్, గానుగు వెంకటేష్, దండు రమేష్, శ్యామ్, కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా అయ్యప్ప స్వామి పడిపూజ

ప్రజాపక్షం/సిద్దిపేట అర్బన్: సిద్దిపేట జిల్లా చిన్నకోడూర్ మండలం అల్లీపూర్ గ్రామ సర్పంచ్ మణెమ్మ, చంద్రశేఖర్ కత్తి స్వామి ఆధ్వర్యంలో శనివారం అయ్యప్ప స్వామి పడిపూజ ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వంగ రాజేశ్వర్‌రెడ్డి హాజరై అయ్యప్ప స్వామిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అయ్యప్ప స్వామి ఆశీస్సులతో గ్రామ ప్రజలు సుఖసంతోశాలతో,ఆరోగ్యంగా ఉండాలని ఆకాంక్షించారు.గ్రామ పెద్దలు, అయ్యప్ప స్వాములు,భక్తులు పాల్గొన్నారు.

## ఇందూర్ కళాశాల ఫ్యాకల్టీకి డాక్టరేట్

ప్రజాపక్షం/సిద్దిపేట అర్బన్: ఇందూర్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ కళాశాలలో అసోసియేట్ ప్రొఫెసర్‌గా పని చేస్తున్న శనిగరం పోచయ్యకు మెకానికల్ ఇంజనీరింగ్ సబ్జెక్ట్‌లో పిహెచ్‌డి పట్టా సాధించారు. ఈ సందర్భంగా శనిగరం పోచయ్య మాట్లాడుతూ 2018 సంవత్సరంలో జెఎన్‌టియు హైదరాబాద్‌లో పిహెచ్‌డి కోర్సుల్లో రిజిస్ట్రర్ డాక్టర్ వసంత్‌కుమార్ గైడెన్స్‌తో సింథసిస్ అండ్ థర్మల్ క్యారెక్టరైజేషన్ ఆఫ్ ఫేస్ చేంజ్ మెటీరియల్స్ రిస్పాన్స్ విత్ నానో కంపోసిట్ అనే అంశంపై పరిశోధన చేసినట్లు ఆయన తెలిపారు. పోచయ్యను కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ కె కృష్ణారావు,ప్రిన్సిపాల్ డాక్టర్ విపి రాజు ,బెనర్జీ, పిఆర్ఓ బొడ్డు రఘు అభినందించారు.

## సావిత్రి బాయి పూలే త్యాగం నేటి తరానికి ఆదర్శం

ప్రజాపక్షం, తొర్రూరు : సావిత్రిబాయి పూలే త్యాగం నేటి తరానికి ఆదర్శనీయమని మాజీ జెడ్పీటీసీ మంగళపల్లి శ్రీనివాస్ అన్నారు. సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగా శనివారం పట్టణ కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయినీలను శాలువాలతో సన్మానం చేశారు. భారతదేశంలో మహిళలు చదువుకు దూరంగా ఉండే సమయంలో సావిత్రిబాయి పూలే బాలికలకు విద్య తప్పకుండా ఉండాలనే ఉద్దేశ్యంతో పాఠశాలను ప్రారంభించిందన్నారు. ఆచరణలో పెట్టి సమాజ నిర్మాణానికి కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం లక్ష్మి నారాయణ, ఉపాధ్యాయినీలు ఆర్.వందన, యం.సభిహా భాను, జె.స్వాతి, ఎం.రేణుకాదేవి, సిహెచ్. కవిత, సిహెచ్.హైమావతి, డి.కళ్యాణి, ఎ.అపర్ణ, ఎం.రోజారాణి, ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు. మండలంలోని అమ్మాపురం గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ ముద్దం సునీతా వీరారెడ్డి సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు.

# సిపిఐ వందేళ్ల పండుగను జయప్రదం చేయాలి

సిపిఐ జిల్లా కార్యదర్శి బి.విజయసారథి



కేసముద్రం/ప్రజాపక్షం: ఖమ్మం పట్టణ కేంద్రంలో జనవరి 18న 5 లక్షల మందితో నిర్వహించబోయే భారీ బహిరంగ సభను జయప్రదం చేయాలని సిపిఐ మహబూబాబాద్ జిల్లా కార్యదర్శి బి.విజయసారథి పిలుపునిచ్చారు. శనివారం కేసముద్రం మండల కేంద్రంలోని సిపిఐ కార్యాలయంలో మేడి సుధాకర్ అధ్యక్షతన నిర్వహించిన కౌన్సిల్ సమావేశానికి ముఖ్యఅతిధిగా హాజరైన సిపిఐ జిల్లా కార్యదర్శి విజయసారథి మాట్లాడుతూ స్వాతంత్ర్య ఉద్యమం నుండి ప్రస్తుత ప్రజా సమస్యల పరిష్కారం కోసం ఉద్యమిస్తున్న ఏకైక పార్టీ భారత కమ్యూనిస్టు పార్టీ అని, 100 సంవత్సరాలు పూర్తి చేసుకుని శత జయంతి ఉత్సవాలు నిర్వహించుకోవడం గర్వ కారణమన్నారు. ఈ భారీ బహిరంగ సభకు వేలాదిగా తరలివచ్చి ఫాసిస్టు బిజెపి పాలనకు వ్యతిరేకంగా పోరాటం చేయాలన్నారు. 40 దేశాల నుండి ప్రతినిధులు, దేశంలోని అన్ని రాష్ట్రాల నుండి సిపిఐ ప్రతినిధులు, శ్రేణులు హాజరవుతున్న వందేళ్ల భారీ బహిరంగ సభకు ఎర్ర చొక్కాలు, ఎర్ర చీరలతో కదలివచ్చి బహిరంగ సభను జయప్రదం చేయాలన్నారు. చొప్పరి వెంకటయ్య, ఎర్రో జు కర్ణాకర్, మంద శ్రీనివాస్, లక్ష్మీ నర్సయ్య, అందె గురువయ్య, ఎస్‌కే ఇమామ్ అలీ, దాసరి యాకయ్య,

# యూరియా కేంద్రాల పరిశీలించిన

మండల వ్యవసాయాధికారి వెంకన్న



కేసముద్రం/ప్రజాపక్షం: కేసముద్రం మండల కేంద్రంలోని పలు యూరియా సెంటర్లలో యూరియా పంపిణీ విధానాన్ని శనివారం మండల వ్యవసాయాధికారి బి. వెంకన్న పరిశీలించారు. రైతులు యూరియా కోసం ఆందోళన చెందవద్దని, మండలానికి కావలసిన యూరియా రైతులకు విడతల వారీగా తెప్పించి పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. కేసముద్రం మండలంలోని రెండు ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలు, ప్రైవేటు డీలర్ల ద్వారా గ్రామాల వారీగా రైతు భరోసా పోర్టల్ నుండి రైతుల జాబితాను ఒకరోజు ముందుగానే పంపించి యూరియా అందిస్తున్నామని, శనివారం ఒకరోజే సుమారు 2844 బస్తాలను రైతులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా పంపిణీ చేశామన్నారు. యూరియాను యాప్ ద్వారా పంపిణీ చేసే విధానంలో రెండవ విడతలో ఉందని, త్వరలో యూరియా యాప్ అందుబాటులోకి వస్తుందని, అందరూ యూరియా బుకింగ్ యాప్‌ను గూగుల్ ప్లేస్టోర్ నుండి డౌన్‌లోడ్ చేసుకుని అప్డేట్ చేసుకోవాలని తెలిపారు.

## తప్పులు తడకగా మహబూబాబాద్ మున్సిపాలిటీ ఓటర్ల ముసాయిదా

ప్రజాపక్షం/మహబూబాబాద్: మహబూబాబాద్ మున్సిపాలిటీ ఓటర్ల ముసాయిదా తప్పుల తడకగా ఉందని ఒక వార్డులో కౌన్సిలర్ నిలబడాలంటే ఊరంతా ఓటర్లను కలవాల్సిందేనని తక్షణమే తప్పులతడకగా ఉన్న ఓటర్ల ముసాయిదా సవరించాలని సిపిఐ ఆధ్వర్యంలో శనివారం మున్సిప్ కార్యాలయం ముందు మెరుపు నిరసన చేపట్టారు. 50 శాతం ఆయా వార్డు ఓటర్లు, 50 శాతం ఊరంతా ఓటర్లు కలిపి ఒక వార్డు పరిధిలో ఉన్నారని, 40 పోలింగ్ బూత్ల చెందిన ఓటర్ల ఉన్నారని, ఇది మానుకోట మున్సిపాలిటీ విచిత్ర జాబితా వెంటనే ఓటర్ల జాబితా సరి చేయాల్సిందే సిపిఐ మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ బి అజయ్ సారథి రెడ్డి డిమాండ్ చేశారు. గతంలో ఎన్నడూ లేని విధంగా ఓటర్ల జాబితా ఉండడం విచిత్రంగా ఉందని, మున్సిపాలిటీలో ఓటర్ల అందరూ ఎక్కడికి వెళ్ళి ఓట్లు వేయాలని ఆందోళన చెందే పరిస్థితి ఉందని, ఓటర్ల ముసాయిదా తక్షణమే సవరించాలని, అందరిఆమోదంతోనే, ప్రజాస్వామ్య బద్దంగా ఓటర్ల లిస్టు ఉండాలని అజయ్‌సారథిరెడ్డి డిమాండ్ చేశారు. సవరింపులో నిర్లక్ష్యం జరిగితే సిపిఐ ఆధ్వర్యంలో ఆందోళన ఉధృతం చేస్తామని, కలెక్టర్‌ను, రాష్ట్ర ఎన్నికల అధికారిని కలిసి పిర్యాదు చేస్తామని ఆయన హెచ్చరించారు. చింతకుంట్ల వెంకన్న, తండా సందీప్, వీరవెల్లి రవి, వెలుగు శ్రావణ్ ,జలగం ప్రవీణ్, చిదిరాల జ్ఞానేశ్వర్, తోట రాజకుమారి, మంద శంకర్, నాంచారి దాసు, ఆలేటి మహేష్ ,ఎర్రోజు పద్మ, అల్లి వేణుగోపాల్ రెడ్డి, గాదం శ్యాం ప్రసాద్ యాదవ్, గార రవిచంద్రబోస్, తండ శ్రీనాథ్, బల్లెం శ్రీకాంత్, ఓం ప్రకాష్ పాల్గొన్నారు.

## 18న ఖమ్మంలో జరిగే సిపిఐ శతాబ్ది సభ పోస్టర్ల ఆవిష్కరణ



ప్రజాపక్షం/మహబూబాబాద్ : భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) శతాబ్ది ఉత్సవాల సందర్భంగా ఖమ్మం పట్టణ కేంద్రంలో జనవరి 18న 5 లక్షల మందితో జరిగే భారీ బహిరంగ సభకు మానుకోట ప్రాంతం నుంచి వేలాదిగా కదలి రావాలని సిపిఐ జిల్లా కార్యదర్శి బి.అజయ్‌సారథి పిలుపునిచ్చారు. శనివారం బహిరంగ సభ పోస్టర్లను ఆవిష్కరించిన సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో నాడు స్వాతంత్ర్యోద్యమం నుండి నేటి వరకు ప్రజల కోసం ఉద్యమించిన ఏకైక పార్టీ సిపిఐ 100 సంవత్సరాలు ఉత్సవాలు జరుపుకోవడం గర్వకారణమని, ఖమ్మంలో జరిగే భారీ బహిరంగ సభకు వేలాదిగా ఈ ప్రాంతం నుంచి కదలి రావాలని పిలుపునిచ్చారు. దేశంలో ఫాసిస్టు బిజెపి పాలనకు వ్యతిరేకంగా పోరాటం చేయాలని, భారతదేశంలో విభజించి పాలించే బిజెపిని భవిష్యత్ ఎన్నికల్లో ఓడించాలని, కమ్యూనిస్టులు ఎక్కడున్నారు అనే వారికి ఖమ్మం లో జరిగే భారీ బహిరంగ సభ ద్వారా పాలకులు కు బుద్ధి చెప్పాలన్నారు. ఈ సభకు 40 దేశాల నుండి ప్రతినిధులు హాజరవుతున్నారని, దేశంలోని అన్ని రాష్ట్రాల నుండి సిపిఐ ప్రతినిధులు, శ్రేణులు వేలాదిగా తరలివస్తున్న ఈ బహిరంగ సభను జయప్రదం చేయాలన్నారు.

# గౌడ సర్పంచ్‌లు మంచి పాలనతో మన్ననలు పొందాలి

గోపా రాష్ట్ర ఉపాధ్యక్షులు రామ్మోహన్‌గౌడ్, జిల్లా అధ్యక్షుడు కుర్ర శ్రీనివాస్‌గౌడ్

ప్రజాపక్షం, తొర్రూరు : మహబూబాబాద్ జిల్లాలో నూతనంగా ఎన్నికైన గౌడ సర్పంచ్‌లు గ్రామాభివృద్ధి కోసం మంచి పాలన అందించి అందరి మన్ననలు పొందాలని గోపా రాష్ట్ర ఉపాధ్యక్షులు ముద్దగాని రామ్మోహన్‌గౌడ్, జిల్లా అధ్యక్షులు కుర్ర శ్రీనివాస్‌గౌడ్ అన్నారు. తొర్రూరు డివిజన్ కేంద్రంలోని వికాస్ హైస్కూల్ నూతన భవనంలో గోపా మహబూబాబాద్ జిల్లా శాఖ అధ్యక్షులు కుర్ర శ్రీనివాస్‌గౌడ్ అధ్యక్షతన, తొర్రూరు డివిజన్ అధ్యక్షులు తాళ్లపల్లి రమేష్‌గౌడ్ సౌజన్యంతో మహబూబాబాద్ జిల్లాస్థాయి నూతన గౌడ సర్పంచ్‌ల సన్మాన మహోత్సవాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సభా అధ్యక్షులు గోపా మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు కుర్ర శ్రీనివాస్‌గౌడ్ మాట్లాడుతూ జిల్లా గోపా ఆధ్వర్యంలో గత కొన్నేళ్లుగా అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని, ప్రత్యేకంగా తొర్రూరులో గౌడ సహకార పరపతి సంఘం, కౌండిన్య సహకార పరపతి సంఘం, సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ అసోసియేషన్, కంఠమహేశ్వర సహకార పరపతి సంఘాల సమన్వయంతో ఈ ప్రాంతంలో పేద పిల్లల అభ్యున్నతికి ఎంతో కృషి చేస్తున్నామన్నారు. పరీక్షా సామాగ్రి, స్టడీ మెటీరియల్ అందజేస్తున్నామని, తాటిచెట్టుపై నుంచి పడి ఇబ్బందులు పడిన వారి కుటుంబాలకు సహాయ, సహకారాలు అందజేస్తూ భరోసా కల్పిస్తున్నామని చెప్పారు.

## నేడు జిల్లాలో ఆర్టీసీ డ్రైవర్లకు కంటి పరీక్షల నిర్వహణ

ప్రజాపక్షం/ సంగారెడ్డి : సంగారెడ్డి జిల్లాలో (ఈ నెల జనవరి 4 ఆదివారం ) నేడు ఆర్టీసీ బస్ డిపోలలో డ్రైవర్లకు ఉచిత కంటి పరీక్షల ( ఐ చెక్ అప్) శిబిరాలు నిర్వహిస్తున్నట్లు జిల్లా వైద్య ,ఆరోగ్యశాఖాధికారి డాక్టర్ ఎం వసంతరావు తెలిపారు. ఈ కంటి పరీక్ష శిబిరాలను జిల్లాలోని సంగారెడ్డి, జహీరాబాద్ ,నారాయణఖేడ్, బిహెచ్ఈఎల్ ఆర్టీసీ బస్‌డిపోలలో నిర్వహిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఈ శిబిరాల్లో పారామెడికల్ ఆప్తాల్మిక్ అధికారులు ,కంటి వైద్యులు పాల్గొని ఉదయం 9.00 నుండి సాయంత్ర 4.00 గంటల వరకు ఆర్టీసీ డ్రైవర్లకు సమగ్ర కంటి పరీక్షలు నిర్వహిస్తారని తెలిపారు. జిల్లాలోని ఆర్టీసీ డ్రైవర్లందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని తప్పని సరిగా కంటి పరీక్ష చేయించుకోవాలని కోరారు.

## మాజీ మంత్రి హరీష్‌రావును కలిసిన డాక్టర్ శ్రీహరి

ప్రజాపక్షం/ సంగారెడ్డి : మాజీ మంత్రి హరీష్‌రావును సంగారెడ్డికి చెందిన డాక్టర్ శ్రీహరి నూతన సంవత్సరం సందర్భంగా హైదరాబాద్‌లో కలిసి శుభాకాంక్షలు తెలిపారు. హైదరాబాద్‌లో మాజీ మంత్రి హరీష్ రావు ను ఆయన నివాసంలో డాక్టర్ శ్రీ హరి యువనేత శ్రీకాంత్‌తో కలిసి నూతన సంవత్సరం సందర్భంగా పుష్పగుచ్చం అందజేసి శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా శ్రీహరి మాట్లాడుతూ ప్రతి చిన్న కార్యకర్తల నుంచి పెద్ద నేత వరకు కూడా ప్రతి ఒక్కరిని పలకరించే స్వభావం కలిగిన వ్యక్తి హరీష్‌రావు అన్నారు. ప్రజా సమస్యలను సభలో లేవనెత్తడంతో ప్రభుత్వాన్ని ఎండగడతారన్నారు. హరీష్‌రావు నియామకంతో తెలంగాణ ప్రజానీకానికి ముఖ్యంగా బడుగు , బలహీన వర్గాల వారికి ఎంతో న్యాయం జరుగుతుందన్నారు.

## ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ సమక్షంలో ప్రేమనందం పుట్టినరోజు వేడుకలు

ప్రజాపక్షం/ కొండాపూర్ : సంగారెడ్డి క్యాంపు కార్యాలయంలో శనివారం ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ ను సంగారెడ్డి నియోజకవర్గ బీఆర్ఎస్ నాయకులు మర్యాద పూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. అదే విధంగా డి. ప్రేమనందం పుట్టిన రోజు సందర్భంగా ఎమ్మెల్యే సమక్షంలో ప్రేమ నందం ను శాలువాతో సత్కరించి పుట్టినరోజు వేడుకలు ఘనంగా జరిపారు. ఈ సందర్భంగా నాయకులు ప్రేమ నందకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సంగారెడ్డి శాసన సభ్యులు చింతాప్రభాకర్ తో పాటు సంగారెడ్డి నియోజకవర్గ బీఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పౌష్టికాహారంతోనే పిల్లల ఎదుగుదల

సర్పంచ్ బైర మానస రాజేందర్

ప్రజాపక్షం/బెజ్జంకి: పౌష్టికాహారంతోనే పిల్లల ఎదుగుదలతో పాటు రోగ నిరోధక శక్తిని పెంపొందించడానికి దోహదపడుతుందని సర్పంచ్ బైర మానస రాజేందర్ అన్నారు.శనివారం మండల పరిధిలోని దాచారం గ్రామంలోని అంగన్వాడీ కేంద్రంలో పిల్లలకు సామూహిక అక్షరాభ్యాసంతో పాటు బాలింతలకు,గర్భిణీలకు పౌష్టికాహారంపై అవగాహన కల్పించారు.అదే విధంగా మండలంలోని వీరాపూర్,తోటపల్లి,వడ్లూర్,బేగంపేట గ్రామాల్లోని అంగన్వాడీ కేంద్రాల్లో కార్యక్రమలను నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల సర్పంచ్లు,అంగన్వాడీ సూపర్వైజర్ నాగరాణి,ఉప సర్పంచ్ దీటి బాల్నర్సు,ఎంఎల్‌హెచ్‌పి భాగ్యలక్ష్మీ ,ఆయా గ్రామాల అంగన్వాడీ టీచర్లు, స్వరూప ,పుష్ప, జయశ్రీ,సుగుణ,స్వరూప,మనెమ్మ,సరోజన ,స్వప్న ,ఆశా కార్యకర్తలు, బాలింతలు,గర్భిణీ స్త్రీలు,తదితరులు పాల్గొన్నారు.

## మండలంలో సావిత్రి బాయి పూలే జయంతి వేడుకలు

ప్రజాపక్షం/బెజ్జంకి : దేశంలో మొదటి ఉపాధ్యాయురాలు స్త్రీ విద్యాభివృద్ధికి కృషి చేసిన మహిళా సంఘ సంస్కర్త సావిత్రి భాయి పూలే అని సర్పంచ్ బొల్లం శ్రీధర్ అన్నారు.శనివారం మండల కేంద్రంలో సావిత్రి భాయి పూలే జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా వారి విగ్రహాలకు పూల మాలలు వేసి నివాళులర్పించారు.అనంతరం వారు చేసిన సేవలను కొనియాడారు.ఉప సర్పంచ్ దూమాల మహేష్,నాయకులు లింగాల లక్ష్మణ్,ఉప్పులేటి బాబు, వడ్లూరి పర్శరాములు,పంచాయితీ కార్యదర్శి ప్రణీత్ రెడ్డి పాల్గొన్నారు.



# ఘనంగా సావిత్రీ బాయి పూలే జయంతి వేడుకలు








**ప్రజాపక్షం/మహాదేవపూర్:** సావిత్రీబాయి పూలే జీవితం ఆదర్శనీయమని జిల్లా గ్రందాలయ చైర్మెన్ కోట రాజ బాబు,సర్పంచ్ హసీనా బానో అక్బర్ ఖాన్ అన్నారు.శనివారం మండలకేంద్రంలోని జ్యోతిబా పూలే విగ్రహం వద్ద సావిత్రీ బాయి పూలే జయంతిని ఘనంగా నిర్వహించారు.మహాదేవపూర్,బెగ్లూర్ ఉప సర్పంచ్‌లు శ్రీజ,చల్లూరి సదానంద చారి,కాంగ్రేస్ పార్టీ సీనియర్ నాయకుడు కట్కం అశోక్,జవ్వాజి తిరుపతి,మండల అధికార ప్రతినిధిబుర్రి శివరాజ్,నాయకులు మెరుగు పెద్ద సమ్మయ్య,వీరమల్ల ఆరాజబాబు,పెద్దింటి రాంబాబు,శంశీర్ ఖాన్,వీరగంటి రాము,మోతె సాంబయ్య,తదితరులు పాల్గొన్నారు.

**జనగామ :** భారత తొలి మహిళా గురువు, సావిత్రిబాయ్ పూలేను ఆదర్శకంగా తీసుకోవాలని జనగామ జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాష షేక్ పిలుపునిచ్చారు. శనివారం విధ్యాశాఖ ఆధ్వర్యంలో కలెక్టరేట్‌లో సావిత్రి బాయ్ పూలే జయంతి సందర్భంగా మహిళా ఉపాధ్యాయ దినోత్సవం నిర్వయించారు. అసమానతలు, ఆరాచకాలు రూపు మాపడం కోసం తన భర్త మహాత్మా జ్యోతిరావు పూలేతో కలిసి సమాజానికి చదువు అవసరమని గుర్తించి ముందుకు నడిపించారన్నారు. విద్యాశాఖ ఎడి సత్యనారాయణరెడ్డి, డిసిఈబి సెక్రటరీ చంద్రబాను, ఎఎంఓ శ్రీనివాస్, నాగరాజు, డిఎస్ఓ ఉపంఏదర్,గౌసియాబేగం, సిఎంఓ నాగరాజు, పిఆర్‌టియు జిల్లా అధ్యక్షులు మహిపాల్‌రెడ్డి పాల్గొన్నారు.

**దేవరుప్పుల:** మహిళా ఉపాధ్యాయుల దినోత్సవం ఘనంగా నిర్వహించారు. తొలి భారతీయ మహిళా ఉపాధ్యాయురాలు గొప్ప సంఘసంస్కర్త, రచయిత్రి, స్ఫూర్తి ప్రధాత సావిత్రిబాయి పూలే జయంతిలో భాగంగా మహిళా ఉపాధ్యాయ దినోత్సవ సందర్భంగా మండల కేంద్రంలోని కొత్తవాడ ప్రైమరీ స్కూల్‌లోని హెచ్‌ఎం నర్మద, ఉపాధ్యాయురాలు సునీతలను బీఆర్‌ఎస్ నాయకుడు ఏల సుందర్ సన్మానించారు. నాయకులు సందీప్, బలరాం, విద్యార్థులు ,తదితరులు పాల్గొన్నారు.

**హనుమకొండ టౌన్ :** దేశంలో ప్రజలందరికీ విద్య అందాలని, అప్పుడే గౌరవప్రదంగా జీవించడానికి అవకాశం ఉంటుందని మహాత్మ జ్యోతిరావు పూలే తన సహచరురాలిని సావిత్రిబాయి పూలే కు విద్య నేర్పించి అందరికీ విద్య బోధించాలని మహిళా చైతన్యమే జన చైతన్యమని వితంతువులకు మహిళలకు దళితులకు బహుజనులకు శుద్ర అతి శూద్రులకు నాటి సమాజం నిరాకరించిన విద్యను అందించి సామాజిక విప్లవోద్యమ నేతగా సావిత్రిబాయి పూలే నేటి సమాజానికి ఎంతో ఆదర్శప్రాయమని బీసీ హక్కుల సాధన సమితి రాష్ట్ర ఉప ప్రధాన కార్యదర్శి నేదునూరి రాజమౌళి అన్నారు. శనివారం కాకతీయ యూనివర్సిటీలోని సావిత్రిబాయి పూలే విగ్రహానికి 195వ జయంతిని పురస్కరించుకొని పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించడం జరిగింది. అక్షరాయుధముతో మనువాద సమాజాన్ని చీల్చి చెండాడిన వీర వనిత అని పేర్కొన్నారు. నేటి సామాజిక రుగ్మతలపై పోరాడటమే సావిత్రిబాయి పూలే కు అర్పించే నిజమైన నివాళులు అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు కసర బోయిన రవితేజ, వేల్పుల ప్రభాకర్ దుస్స వెంకటశ్వర్లు, నాగరాజు,కుమార్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

**భీమదేవరపల్లి :** భీమదేవరపల్లి గ్రామపంచాయతీ వద్దసర్పంచ్ మాచర్ల కుమారస్వామి ఆధ్వర్యంలో భారతదేశ మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలు , గొప్ప సంఘ సంస్కర్త, సావిత్రిబాయి పూలే జయంతోత్సవాలను ఘనంగా నిర్వహించారు. కార్యదర్శి రాజు, వార్డు సభ్యులు ప్రేమలత, లలిత, అశోక్, శ్యామ్,వెంకటేశ్వర్లు ,విజయ, సంధ్య గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

**రాయపర్తి:** సావిత్రాబాయి పూలే ఆశయాలు నేటి సమాజానికి ఆదర్శనీయమని దళితరత్న అవార్డు గ్రహీత అయిత మల్లేష్ అన్నారు. శనివారం మండల కేంద్రంలో అంబేద్కర్ బాబూ జగ్జీవన్‌రామ్ మహాత్మ జ్యోతిరావు పూలే సావిత్రి బాయి పూలే నిర్వహణ కమిటీ ఆధ్వర్యంలో సావిత్రిబాయి పూలే చిత్రపటానికి ఉప సర్పంచ్ మచ్చ రమేష్, అంబేద్కర్ సంఘం జిల్లా కోకన్వీనర్ గాడిపెల్లి యాకన్నతో కలిసి పూలమాల వేసి నివాళులు అర్పించారు. దర్గయ్య నాయక్, వార్డు సభ్యులు ఎండి ఫెరోజ్, గారే విష్ణు, ఎండి హుస్సేన్, ఇల్లందుల చందు, చల్ల నరేష్, పాల్గొన్నారు.

**నెక్కొండ:** మహిళా ఉపాధ్యాయురాలిగా, రచయత్రిగా, సామాజిక సంస్కర్తగా భారతదేశ చరిత్రలో చెరగని ముద్ర వేసిన మహోన్నత వ్యక్తి సావిత్రిబాయిపూలే ఆమె జయంతిని పురస్కరించుకొని దేశవ్యాప్తంగా మహిళా హక్కులు, విద్యా సమానత్వంపై చర్చలు జరుగుతున్నాయి. కేవలం ఉపాధ్యాయురాలిగానే కాకుండా కవయిత్రిగా, రచయిత్రిగా సమాజాన్ని చైతన్య పరిచిన ఆమె, కుల వివక్ష, లింగ వివక్షతకు ఎదురొడ్డి నిలబడ్డారు. వితంతువుల పునర్వివాహం, బాల్య వివాహాల నిర్మూలన మహిళల హక్కుల కోసం ఆమె చేసిన పోరాటాలు నేటికి ప్రాసంగికమే. సావిత్రిబాయి పూలే జీవితం ప్రతి మహిళలకు ఒక ప్రేరణ, విద్యే ఆయుధమని, జ్ఞానమే విముక్తి మార్గమని ఆమె చూపిన దారి నేటి మహిళ తరాలకు మార్గదర్శకం, ఆమె జయంతి సందర్భంగా మహిళా విద్యకు, సమాన హక్కులకు పెట్టుబడి పనిచేయడం ఆమెకు నిజమైన నివాళి అవుతుంది.

**ఖిలా వరంగల్:** ఏవివి కళాశాల ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి కొడిమల శ్రీనివాసరావు ఆధ్వర్యంలో సావిత్రిబాయి పూలే 95వ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. తను చాలా ఎన్నో ఒక ఉద్యమంలో మహిళా విద్య కోసం ఎంతో శ్రమ చేశారని అన్నారు. అలాగే శ్రీనివాసరావు మాట్లాడుతూ తను మొదటి మహిళా భారతదేశ టీచర్‌గాను, సామాజిక కార్యకర్తగాను రచయితగా



ముఖ్యంగా మహిళల సాధికారత కోసం ఎంతో శ్రమించారని 19వ శతాబ్దంలోని వారు అణగారిన వర్గాల మహిళల కోసం ఒక ఉద్యమంగా దీనిని తీసుకెళ్ళి మహిళల అభివృద్ధి కోసం తోడ్పడ్డారని అన్నారు. అధ్యాపకురాలు స్వప్న, సీనియర్ వాలంటీర్లు దేవిశ్రీ ప్రసాద్, ఓం ప్రకాష్, అభిలాష్, నవ్య శ్రీ, మన్విత, హర్షప్రియ, శ్రీజ, మిన్ను, పాల్గొన్నారు.

## లింగాల గ్రామ పంచాయతీలో దశదినకర్మకు ఆర్థిక సాయం

**ప్రజాపక్షం/గోవిందరావుపేట:** లింగాల గ్రామ పంచాయతీలో ఇటీవల మరణించిన పూసం మల్లక్క బాధిత కుటాంబానికి దశదిన కర్మ నిర్వహణకు గ్రామ సర్పంచ్ మొగుళ్లపల్లి రవీందర్ 4000 రూపాయల ఆర్థిక సాయాన్ని అందజేశారు కష్ట సమయంలో కుటాంబాన్ని పరామర్శించిన సర్పంచ్ మానవీయ కోణంలో స్పందించి ఈ సాయాన్ని అందించి ఆదుకున్నారు ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న బాధిత కుటాంబానికి ఈ సహాయం ఎంతో ఊరట కలిగించిందని గ్రామస్తులు తెలిపారు లింగాల సర్పంచ్ మొగుళ్లపల్లి రవీందర్ బందాల సర్పంచ్ మంకిడి శ్రీలత ప్రశాంత్ తాడ్వాయి మండల వర్కింగ్ ప్రెసిడెంట్ ముద్రకోల తిరుపతి మాజీ సర్పంచ్ యూకె మౌనిక మాజీ ఎంపిటిసి ఉకె పోతరాజు ఉకే కృష్ణ పాయం నర్సింగరావు సుతారి సుమన్ గుమ్మడి రామస్వామి పాల్గొన్నారు.

## మాజీ ఎంపిపి సూడి శ్రీనివాస్ రెడ్డి కి మాతృవియోగం

**ప్రజాపక్షం/గోవిందరావుపేట:** గోవిందరావుపేట మాజీ ఎంపిపి సూడి శ్రీనివాస్ రెడ్డి తల్లిగారైన సూడి లక్ష్మి 104 పరమవదించగా బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు కాకుల మర్రి లక్ష్మ ణ్ రావు ఆమె భౌతిక కాయాన్ని దర్శించి పులమాలతో నవాళులు అర్పించారు సూడి శ్రీనివాస్ రెడ్డి తో పాటు వారి కుటుంబ సభ్యలను పరామర్శించి తన సంతాపాన్ని తెలియజేశారు అయన వెంట మండల అధ్యక్షుడు లకావత్ నర్సింహనాయక్ సీనియర్ నాయకులు బొల్లం ప్రసాద్ అంబటి వినయ్ తాటికొండ శ్రీనివాస్ ఫక్రుద్దీన్ సంజీవ జాలిపర్తి రామారావు తదితరులు పాల్గొన్నారు.

## గోదావరి నదిలో రొయ్యల పిల్లలు

### మత్స్యకార సొసైటీ అధ్యక్షుడు

**ప్రజాపక్షం/కన్నాయిగూడెం:** మండలంలోని తుపాకులగూడెం గ్రామంలో గిరిజన మత్స్యకార సొసైటీ అధ్యక్షుడు అలం భాస్కర్ ఆధ్వర్యంలో శనివారం ఏటూరునాగారం ఐటిడిఏ పేసా కోఆర్డినేర్ కొమరం ప్రభాకర్, తుపాకులగూడెం సర్పంచ్ పీరీల స్వప్న ప్రేమకుమార్‌లు ముఖ్య అతిధులుగా పాల్గొని గోదావరి నదిలో సుమారు ఐదు లక్షల రూపాయల విలువైన రొయ్య పిల్లలను వదిలారు. గ్రామస్తులు, గిరిజన మత్స్యకార సొసైటీ కమిటీ సభ్యులు, పాల్గొన్నారు.

## బాల్య వివాహ ముక్తు భారత్ అవగాహన కార్యక్రమం

**ప్రజాపక్షం/గోవిందరావుపేట:** గోవిందరావుపేట మండలంలోని పసర గోవిందరావుపేట దుంపిల్లగూడెం చల్వాయి లలోని వివిధ ప్రభుత్వ ఉన్నత ఆశ్రమ పాఠశాలల్లో చదువుతున్న పిల్లలకు బాల్య వివాహ ముక్త్ భారత్ కార్యక్రమంలో భాగంగ బాల్య వివాహ నిషేధం చట్టం 2006 పోక్సో చట్టం 2012 లపై ప్రత్యేక అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది జిల్లా బాలల పరిరక్షణ విభాగము ములుగు ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమాన్ని గోవిందరావుపేట మండల ఇన్చార్జి బి జ్యోతి మాట్లాడుతూ ఆడపిల్లల జీవితంలో విద్య ఎంతో ప్రాముఖ్యమైనది అని చదువుతో వారి జివితం మారుతుందని వివరించారు చదువుకున్న ఆడపిల్ల కుటుంబానికే కాదు సమాజానికి కూడా ఉపయోగపడుతుందని పేర్కొన్నారు.చిన్నవయస్సులో పెళ్లి చేయడం చట్ట విరుద్ధమని 18 ఏళ్ల లోపు అమ్మాయిలకు 21 ఏళ్ల అబ్బాయిలకు వివాహాలు జరగకుండా ప్రతి ఒక్కరు భాధ్యత తీసుకోవాలని కోరారు ప్రతీ ఒక్కరూ పోక్సో చట్టం 2012పై అవగాహనకలిగి ఉండాలని సూచించారు అనంతరం హెఫ్ సి ఎల్ కౌన్సిలర్ రజని సూపర్వైజర్ విక్రమ్‌లు మాట్లాడుతూ బాలికలు చైల్డ్ హెల్ప్ లైన్ 1098పై అవగాహన కలిగి ఉండాలని ఆపత్కాకాలంలో ఏ ఇబ్బంది ఎదురైనా 1098టోల్ ఫ్రి నెంబర్ కి కాల్ చేయాలని సూచించారు పాఠశాల ప్రిన్సిపాల్ ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ ఇలాంటి అవగీహన కార్యక్రమాలు బాలికలలో ధైర్యాన్ని పెంచుతాయని వారు ఆరోగ్యంగా మంచి చదువులతో భవిష్యత్తులో ఎదగడానికి దోహదపడతాయని తెలిపారు భవిష్యత్తులో కూడా ఇటువంటి అవగాహన కార్యక్రమాలు కొనసాగించాలని అన్నారు ఈ కార్యక్రమంలో సోషల్ వర్కర్ సుమన్ రాజు నాగమణి పాఠశాలలోని ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## స్ట్రీట్ వెండర్ గొడుగు పంపిణీ

**ప్రజాపక్షం/ములుగు:** ములుగు లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ములుగు జిల్లా వెంకటాపూర్ మండల కేంద్రంలో స్ట్రీట్ వెండర్ నీడనిచ్చే లయన్స్ గొడుగు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ములుగు లయన్స్ క్లబ్ ప్రెసిడెంట్ దొంతిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ రోడ్లపై కూరగాయలు, పండ్లు, ఇతర వస్తువులు అమ్ముకునే వ్యాపారులకు లయన్స్ పెద్ద గొడుగులు వారికి వర్షానికి తడవకుండా, వేసవి కాలంలో నీడకు వీధి వ్యాపారులకు ఉపయోగపడతాయని అన్నారు. లయన్స్ సభ్యుల సహకారంతో ఇక ముందు కూడా సేవా కార్యక్రమాలు కొనసాగిస్తామని అన్నారు.

## మహిళలను విద్యావంతులుగా తీర్చిదిద్దిన గొప్ప మహిళా సావిత్రిబాయి పూలే

**ప్రజాపక్షం/ములుగు:** మహిళలను ఉన్నత విద్యావంతులుగా తీర్చిదిద్దిన గొప్ప వ్యక్తి సావిత్రిబాయి పూలే అని ములుగు జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బానోత్ రవిచందర్ అన్నారు. రాష్ట్ర మంత్రి సీతక్క ఆదేశాల మేరకు ములుగు జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బానోత్ రవిచందర్ శనివారం ములుగు జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ ఆధ్వర్యంలో సావిత్రి బాయి పూలే జయంతి జరుపగా ములుగు జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బానోత్ రవిచందర్ పాల్గొని మాట్లాడుతూ చదువుల తల్లి సావిత్రి బాయి పూలే జయంతి వేడుకల్లో పాల్గొనడం చాలా సంతోషంగా ఉందని ఆ రోజుల్లో మహిళల పట్ల ఉన్న వివక్షతను సావిత్రి భాయి పూలే తొలగించారని, ఇంటి నుండి బయటకు కూడా రాలేని వారిని విద్యావంతులుగా మార్చి విద్యా రంగంలో మహిళల పాత్ర ప్రపంచానికి చాటి చెప్పారన్నారు. రేపతి తరం మహిళలు విద్యారంగంలో రాణించే విధంగా ఆదర్శప్రాయంగా ఉన్నారని వారిని స్ఫూర్తిగా తీసుకొని మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని మహిళా అధ్యాపకులకు శుభాకాంక్షలు తెలిపారు. జిల్లా అడిషనల్ కలెక్టర్ లోకల్ బాడీ సంపత్‌రావు, డిఈఓ సిద్దార్థరెడ్డి, ములుగు పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చింతనిప్పుల బిక్షపతి, పాల్గొన్నారు.

## బంధాల గ్రామపంచాయతీలో మట్టి రోడ్ల మరమ్మతులు

**ప్రజాపక్షం/గోవిందరావుపేట:** బందాల గ్రామపంచాయతీ పరిధిలోని నర్సపూర్ అల్లిగూడెం గ్రామాల్లో పలు వీధుల్లో అధ్వాన్నంగా మారిన మట్టి రోడ్లకు సర్పంచ్ మంకిడి శ్రీలత మరమ్మత్తులు చేపట్టారు ఇటీవల కురిసిన వర్షాల కారణంగా రోడ్లపై గుంతలు ఏర్పడి గ్రామస్థులు వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొవడంతో మట్టి రోడ్లను సమానంగా చేసి గుంతలు పూడ్చే పనులు చేపట్టారు దీంతో వాహనాల రాకపోకలు సులభమయ్యాయి గ్రామంలో మౌలిక సదుపాయలు మెరుగుదలపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నామని సర్పంచ్ తెలిపారు.